RNI : APTEL 2013/54721
https://prajapratibha.com
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక



**కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్**

నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్

కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు

ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ

02 లో..

సంపుటి: 13 | సంచిక: 281 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 20

తెలంగాణ | Published from Andhra pradesh & Telangana | శుక్రవారం, జూన్ 19, 2026

## నీట్ రీ-టెస్ట్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

- వందతులను నమ్మొద్దని విద్యార్థులకు వినతి
- 21న రీ టెస్టు కోసం ఏర్పాట్లు పూర్తి: ఎన్‌టిఏ





న్యూఢిల్లీ,జూన్18(ప్రజా ప్రతిభ): నీట్-యూజీ రీటెస్టును పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఎన్‌టిఏ తెలిపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి.. పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21న రీటెస్టు ఉంటుందని.. పరీక్ష వాయిదా పడుతుందన్న వదంతులను, సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేసింది. ఎన్‌టీఏ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్నిమాత్రమే విశ్వసించాలని తెలిపింది. మరోవైపు.. పరీక్ష నిర్వహణపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో

మిగతా 2లో..

## హర్మూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

- ఇప్పట్లో తగ్గించే ఉద్దేశం లేదన్న కేంద్రం



న్యూఢిల్లీ,జూన్18(ప్రజా ప్రతిభ): అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంతో పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు దిగిరానున్నాయి. అయితే, ముడి చమురు ధరలు తగ్గినా.. భారత్‌లో వెంటనే ఇంధన ధరలను మాత్రం తగ్గించలేమని కేంద్రం తాజాగా స్పష్టం చేసింది. పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇటీవల ఇంధన ధరలు

మిగతా 2లో..

## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

- పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు
- పిటిషన్‌పై సుప్రీం విచారణ



న్యూఢిల్లీ,జూన్18(ప్రజా ప్రతిభ): ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్‌గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్‌కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్,

మిగతా 2లో..

# మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం

- ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా
- పేదల జోలికి వెళ్లకుండా.. కబ్జాదారుల భరతం పడుతోంది
- హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం
- ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది
- గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం
- మొక్కను నాటి ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి






రంగారెడ్డి,జూన్18(ప్రజా ప్రతిభ): ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్

మిగతా 2లో..

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు చర్యలు

- నేడు ఎల్‌బి స్టేడియంలో విద్యార్థులతో ప్రమాణం
- పాల్గొననున్న సిఎం రేవంత్, గవర్నర్ శుక్లా



హైదరాబాద్,జూన్ 18 (ప్రజా ప్రతిభ): తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యా వాతావరణం, మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉందని మరోసారి చాటిచెబుతూ, జూన్ 19న శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో రాష్ట్ర స్థాయి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనుంది. కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు 'విద్యార్థి హక్కుల కిట్లు' పంపిణీ చేయనున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం,

మిగతా 2లో..



## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం
- జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం

హైదరాబాద్,జూన్18(ప్రజా ప్రతిభ): తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు.

మిగతా 2లో..




## రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

- అందులో 5 ఎకరాలు తమవేనంటూ ఎస్‌బిఐ పిటిషన్
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు

హైదరాబాద్,జూన్18(ప్రజా ప్రతిభ): హైదరాబాద్ రాయదుర్గం భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. మూడు వారాల పాటు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈ

మిగతా 2లో..



## అభివృద్ధి పనులు వేగవంతం

- మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ముషాయిరా
- వేగంగా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం
- కొత్త స్మశాన వాటికల స్థల సేకరణపై కలెక్టర్లకు ఉత్తర్వులు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి
- సమావేశానికి హాజరైన మంత్రి హజారుద్దీన్, కార్పొరేషన్ చైర్మన్లు

హైదరాబాద్,జూన్ 18 (ప్రజా ప్రతిభ): రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జెట్‌లో భారీగా నిధులను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మైనార్టీల సంక్షేమం,

మిగతా 2లో..



## రిజిస్ట్రేషన్ సర్వర్ నిర్వహణ పనులు

- 26 నుంచి 28 వరకు రిజిస్ట్రేషన్ సేవలకు విరామం
- జూన్ 29 నుంచి యథావిధిగా సేవలు

హైదరాబాద్,జూన్ 18 (ప్రజా ప్రతిభ): స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన వెబ్‌సైట్‌తో పాటు అనుబంధ ఆన్‌లైన్ సేవలు షెడ్యూల్ చేసిన సర్వర్ నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 26 నుంచి 28 వరకు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్

మిగతా 2లో..

## రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళతాం
- ఒక్క మొక్కజొన్న గింజకూడా కొనని కేంద్రం
- రైతుబీమా పథకం కింద ఎల్ఐసికి బీమా మొత్తం చెల్లింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్,జూన్ 18 (ప్రజా ప్రతిభ): రామగుండం ఎరువులు పొందేలా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతి నెల




రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని అన్నారని.. కానీ హామీ ఇచ్చిన మేరకు కేంద్రం యూరియా సరఫరా

మిగతా 2లో..



## పవన్ కళ్యాణ్‌పై కేసు ఎందుకు పెట్టలేదు..?

- కెటిఆర్ సిరిసిల్లకు విజిటింగ్ టూరిస్ట్
- టిఆర్‌ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

కరీంనగర్,జూన్ 18 (ప్రజా ప్రతిభ): ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ

మిగతా 2లో..

https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక



## పవన్ కళ్యాణ్‌పై కేసు ఎందుకు పెట్టలేదు..?

మొదటిపేజీ తరువాయి..

ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు. ఇకపోతే మాజీమంత్రి కేటీఆర్‌పై కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాద, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మీ పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా ప్రతివాదులను న్యాయస్థానం ఆదేశించింది. రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లోని భూమికి ఇటీవల వేలం నిర్వహించారు. ఈ స్థలాన్ని ఎకరాకు రూ.237కోట్ల చొప్పున గౌరా వెంచర్స్ కొనుగోలు చేసింది. అయితే, ఆ భూమిలో 5 ఎకరాలు తమదేనంటూ హైకోర్టును ఎస్బీఐ బ్యాంక్ ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సర్వే నెంబర్ 83/1లోని 5 ఎకరాల భూమి తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాయదుర్గం భూముల వేలంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములు తమవేనంటూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వేలంపై స్టే విధించింది. ఇటీవల జరిగిన వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు పలికిన సంగతి తెలిసిందే. సర్వే నం.83/1లో ఐదు ఎకరాల భూమిపై హక్కులు కోరుతూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తోపాటు తదనంతరం జరిగిన భూ విక్రయాన్ని, తమ వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ మే 20న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఎస్‌బీఐ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా ఇందుకోసం రూ.13.33 కోట్లను చెల్లించింది. ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం కాగా, గతంలో ఈ స్థలంలో ఉన్న రెండు ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. 2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. ఎస్‌బీఐ అభ్యర్థనను పునఃపరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం 2024లో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కేటాయింపును రద్దు చేయడంతో ఎస్‌బీఐ మరోసారి హైకోర్టును ఆశ్రయించింది.

## మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..


మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన



హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్‌కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

### నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్
### కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు
### ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ



**న్యూఢిల్లీ,జూన్18(ప్రజా ప్రతిభ):** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది. ఈ మేరకు దిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది.

నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.

ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. దీనివల్ల అసలు వ్యక్తులు ఎవరో గుర్తించడం దర్యాప్తు అధికారులకు కష్టంగా మారుతోంది. ఈ ఫీచర్ల వల్లే నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేసి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దోపిడీ, ఉగ్రదాడులు, మోసాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతోందని, ఫలితంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతోందని ఆరోపించింది. పిల్లలపై లైంగిక దాడుల వంటి దృశ్యాలను ఈ యాప్ గ్రూప్‌ల్లో విపరీతంగా షేర్ చేస్తున్నట్లు తెలిపింది. సైబర్ నేరగాళ్లు ఈ వేదికపై నకిలీ ఖాతాలను సృష్టించి.. ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని మండిపడింది. ఈ మెసేజింగ్ ఎలాట్‌ఫామ్ దుర్వినియోగంపై ఇటీవలి కాలంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు ఫిర్యాదులు పెరిగినట్లు పేర్కొంది. హ్యాకర్ గ్రూప్‌లు కూడా ఈ టెలిగ్రామ్ ఛానళ్లను ఉపయోగించి పెద్ద ఎత్తున డేటా చౌర్యానికి పాల్పడుతున్నట్లు కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అంతేగాక, యూజర్ల వ్యక్తిగత డేటా అయిన మొబైల్ నంబర్లు, ఆధార్ వివరాలు, ఇతర సున్నితర సమాచారాన్ని యాక్సెస్ చేసేలా టెలిగ్రామ్ బాట్స్ పనిచేస్తుండటంపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మాధ్యమంలో పైరసీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, కాపీరైట్ కంటెంట్ కూడా ప్రసారమవుతున్న విషయాన్ని కేంద్రం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.

## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్ ను విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్‌లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్‌కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

## హర్మ్యూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

మొదటిపేజీ తరువాయి..

పెంచడంపై గురువారం మాట్లాడారు. లీటరుకు దాదాపు రూ.3.94 మాత్రమే పెంచామన్నారు. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేమన్నారు. హర్మ్యూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. ఇలా పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని స్పష్టంచేశారు. ఇక, పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలోని చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. ఆ సమయంలో ఇంధన ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదన్నారు. దీంతో ఆ భారమంతా కేంద్రంపై పడిందన్నారు. దీని కారణంగా కేంద్రం రూ.12వేల కోట్ల మేర ఆదాయం కోల్పోయిందన్నారు.

## నీట్ రీ-టెస్ట్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

ఉంచుకునే మే 3నాటి పరీక్షను రద్దు చేశాం. ఈ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని పరీక్షా ప్రక్రియను మరింత బలోపేతం చేశాం. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. పటిష్ఠమైన, బహుళ అంచెల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం.

ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస్' మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్‌ను (14416) సంప్రదించి సాయం కోరవచ్చని ఎన్‌టీఏ సూచించింది.పరీక్షకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నాయి. ఇప్పటికే సిద్ధమ య్యారు. కాబట్టి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టండి. ప్రశాంతంగా ఉండండి. బాగా విశ్రాంతి తీసుకోండి. మీ నుంచి ఇదే కోరుకుంటున్నాం అని అభ్యర్థులను ఉద్దేశించి ఎన్‌టీఏ పేర్కొంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు కూడా.. విద్యా ర్థులను ప్రశాంతంగా ఉంచాలని, ధ్రువీకరించని సమాచారాన్ని వారితో షేర్ చేసుకోవద్దని విజ్ఞప్తి చేసింది. వారు స్థిరమైన మనసుతో, నిశ్చింతగా పరీక్షకు వెళ్లేలా చూడాలని సూచించింది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3నాటి నీట్-యూజీ పరీక్ష రద్దయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

వసతి సదుపాయాల కల్పనలో భాగంగా 20రకాల వస్తువులతో కిట్లు అందజేస్తున్నారు.

కార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలలను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా విద్యార్థులతో కలిసి 'మాదకద్రవ్య రహిత పాఠశాలలు / కళాశాలలు' లక్ష్యంతో సామూహిక ప్రతిజ్ఞ చేయిస్తారు. ఈ ప్రతిజ్ఞ ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించడం, నివారణ చర్యలను బలోపేతం చేయడం, విద్యాసంస్థల్లో సురక్షితమైన, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యం. కార్యక్రమంలో దాదాపు 15వేల మంది విద్యార్థులు పాల్గొంటారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

వివిధ సంక్షేమ శాఖలు, విద్యా శాఖ సంబంధిత అధికారులకు కార్యక్రమ నిర్వహణకు అవసరమైన బాధ్యతలు కేటాయించబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సంక్షేమం, మాదకద్రవ్యాల నిర్మూలన, విద్యా రంగ బలోపేతానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

## టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో మహిళా శక్తి క్యాంటీన్

### పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్,జూన్ 18 (ప్రజా ప్రతిభ):** మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉద్యోగుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన 'మహిళా శక్తి క్యాంటీన్'ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం సందర్శించి, పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటుకు అయిన మొత్తం ఖర్చు, అక్కడ ఉద్యోగులకు కల్పించిన వివిధ రకాల వసతులు, మౌలిక సౌకర్యాల గురించి ఆ సంస్థ సీఎండీ జితేష్ వి పాటిల్‌ను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన, ఉద్యోగులకు పరిశుభ్రమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి.. ఉద్యోగులకు, సందర్శకులకు ఎల్లప్పుడూ సరసమైన ధరలకే నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. అనంతరం క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన మెనూ బోర్డును, ధరల పట్టికను ఆయన నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో సింగరేణి సిఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు డైరెక్టర్ కమర్షియల్ చక్రపాణి, గారు డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ఐటి శివాజీ , డైరెక్టర్ ఆపరేషన్స్ ఓ.నరసింహ , డైరెక్టర్ ఫైనాన్సు కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం

మొదటిపేజీ తరువాయి..

వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో జరగబోయే మొహర్రం వేడుకల సందర్భంగా, 9వ రోజున నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కోరగా..

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, తప్పకుండా హాజరవుతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ సర్వర్ నిర్వహణ పనులు

మొదటిపేజీ తరువాయి..

శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ÷ఎమారు ఐదేళ్ల తర్వాత చేపడుతున్న ఈ సర్వర్ నిర్వహణ పనుల ద్వారా సర్వర్ వ్యవస్థలు మరింత సజావుగా పనిచేయడం, భద్రతా ప్రమాణాలు బలోపేతం కావడం, సేవల నాణ్యత మెరుగుపడడం కోసం ఈ తాత్కాలిక విరామం అవసరమని ఆయన పేర్కొన్నారు. అయితే జూన్ 26న మొహరమ్, జూన్ 28న ఆదివారం ప్రభుత్వ సెలవు దినాలు కావడంతో, మధ్యలో ఉన్న జూన్ 27న ఒక్కరోజు మాత్రమే ప్రభుత్వ పని దినంలో రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం కలుగుతుందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీంతో సాధారణ ప్రజలకు కలిగే అసౌకర్యం అత్యల్పంగా ఉండేలా ఈ షెడ్యూల్ రూపొందించామని తెలిపారు. ప్రజలు తమ రిజిస్ట్రేషన్ సంబంధిత పనులను ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని, జూన్ 29వ తేదీ నుంచి అన్ని సేవలు యథావిధిగా పునః ప్రారంభమవుతాయని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. శాఖ నిర్వహణ పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

మొదటిపేజీ తరువాయి..

ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. ఢిల్లీకి వెళ్లి సరిపడా యూరియా తెలంగాణకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతామని పేర్కొన్నారు. కేంద్రం ఎంఎస్పీ ప్రకటించి కొనుగోలు నుంచి తప్పుకుంటుందని మంత్రి తుమ్మల విమర్శించారు. ఒక్క గింజ మొక్కజొన్నని కూడా కేంద్రప్రభుత్వం ఎందుకు కొనలేదని నిలదీశారు. ఈ విషయాన్ని తెలంగాణ రైతాంగంపై కక్ష అనుకోవాలా అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. తొలకరి వర్షానికే విత్తనాలు వేస్తే రైతులు నష్టపోతారని చెప్పారు. రెండుసార్లు వర్షం పడితేనే సరిపడా తడి వస్తుందని.. అన్నదాతలు ఈ విషయాన్ని గమనించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇకపోతే రైతు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. లతు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభుత్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 66,038 మంది రైతుల కుటుంబాలు రైతు బీమా పథకం ద్వారా లబ్ధి పొందాయని మంత్రి తెలిపారు. ఆయా కుటుంబాల నామినీల ఖాతాల్లో మొత్తం రూ. 3301.90 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు.

2023 డిసెంబర్ నుంచి ఆ ఏడాది ముగిసే వరకు 20,090 కుటుంబాలకు రూ.1,004.50 కోట్లు, 2024 సంవత్సరంలో 25,861 కుటుంబాలకు రూ.1,293.05 కోట్లు బీమా సాయంగా అందించినట్లు వివరించారు. 2025-26 సంవత్సరానికి రాష్ట్రంలో 42.16 లక్షల మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేసుకున్నారని, వీరందరికీ వర్తించేలా ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియం రూ.1,359.56 కోట్లను ప్రభుత్వం పూర్తిగా చెల్లించిందన్నారు. దీంతో 20,087 కుటుంబాలకు రూ.1004.35 కోట్లు బీమా సహాయంగా అంది, మరణించిన రైతు కుంటుబాలకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందని అన్నారు.

రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు. రైతు మరణంతో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి వారిని ఆర్థికంగా నిలదొక్క కొనే విధంగా రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# మధ్యాహ్నం చేసే ఈ 6 తప్పులు..
# బరువు పెరగడానికి ప్రధాన కారణం

- మధ్యాహ్నం భోజనం మానేయొద్దంటున్న నిపుణులు
- చిప్స్, బిస్కెట్ల వంటి ప్రాసెస్డ్ స్నాక్స్ తినొద్దు
- తిన్న తర్వాత గంటల తరబడి కూర్చోవద్దు
- మరో పనిచేస్తూ తింటే ఎక్కువ తినే ప్రమాదం
- కాఫీ, కూల్ డ్రింక్స్ తాగొద్దు

(ప్రజా ప్రతిభ – ఆరోగ్య విభాగం)




బరువు తగ్గడం అంటే కేవలం ఉదయాన్నే వ్యాయామం చేయడం, రాత్రి తక్కువ తినడం మాత్రమే కాదు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పాటించే అలవాట్లు కూడా శరీర బరువుపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమయంలో చేసే కొన్ని సాధారణ పొరపాట్లు మెటాబాలిజాన్ని మందగింపజేసి, ఆకలిని పెంచి, కొవ్వు నిల్వలను అధికం చేస్తాయని చెబుతున్నారు.

**మరి బరువు తగ్గే ప్రయత్నాలను నీరుగార్చే ఆ ఆరు ప్రధాన తప్పులు ఏమిటో తెలుసుకుందాం...**

1. మధ్యాహ్న భోజనం మానేయడం
– క్యాలరీలు తగ్గుతాయనుకోవడం పెద్ద అపోహే!
చాలామంది బరువు తగ్గాలనే ఉద్దేశంతో లంచ్‌ను పూర్తిగా స్కిప్ చేస్తుంటారు. కానీ దీనివల్ల సాయంత్రానికి తీవ్రమైన ఆకలి వేయడంతో రాత్రి సమయంలో అధికంగా తినే అవకాశం ఉంటుంది.

**ఫలితం: బరువు తగ్గడం బదులు మరింత పెరిగే ప్రమాదం.**

2. అన్‌హెల్దీ స్నాక్స్‌కు అలవాటు
– చిప్స్, బిస్కెట్లు... ఆకలిని కాదు, బరువునే పెంచుతాయి
మధ్యాహ్నం తర్వాత వచ్చే అలసటను పోగొట్టుకోవడానికి చాలామంది జంక్ ఫుడ్‌ను ఆశ్రయిస్తారు.

**ఫలితం: అధిక క్యాలరీలు, చెడు కొవ్వులు శరీరంలో పేరుకుని ఊబకాయానికి దారి తీస్తాయి.**

3. తింటూ మొబైల్, టీవీ చూడడం
– 'మైండ్‌ఫుల్ ఈటింగ్' లేకపోతే ముప్పే
టీవీ చూస్తూ, మొబైల్ స్క్రోల్ చేస్తూ లేదా ల్యాప్‌టాప్ ముందు కూర్చొని భోజనం చేయడం వల్ల ఎంత తింటున్నామో మన మెదడు గుర్తించదు.

**ఫలితం: అవసరానికి మించి తినడం.**

4. కదలికలు లేకపోవడం
– భోజనం తర్వాత పూర్తిగా కుర్చీకే పరిమితం అవుతున్నారా?
మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల శరీర జీవక్రియ మందగిస్తుంది.

**ఫలితం: తిన్న ఆహారం శక్తిగా మారకుండా కొవ్వుగా నిల్వ అవుతుంది.**

5. చక్కెరలు ఎక్కువగా ఉన్న పానీయాలు
– టీ, కాఫీ, కూల్‌డ్రింక్స్... బరువుకు సైలెంట్ విలన్స్
నిద్రమత్తును వదిలించుకోవాలనే ఉద్దేశంతో అధికంగా టీలు, కాఫీలు, ఎనర్జీ డ్రింక్స్ తాగడం కూడా ప్రమాదకరం.

**ఫలితం: అదనపు క్యాలరీలు చేరి ఊబకాయానికి కారణమవుతాయి.**

6. తిన్న వెంటనే గంటల తరబడి కూర్చోవడం
– పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడానికి ఇదే ప్రధాన కారణం
భోజనం చేసిన వెంటనే విశ్రాంతి తీసుకోవడం లేదా కుర్చీలోనే ఉండిపోవడం శరీరంలోని కొవ్వు కరిగే ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది.

**ఫలితం: బెల్లీ ఫ్యాట్ వేగంగా పెరుగుతుంది.**

నిపుణుల సూచనలు... బరువు తగ్గాలంటే ఇలా చేయండి
- సమయానికి పౌష్టికాహారం తీసుకోండి
- చిప్స్‌కు బదులుగా పండ్లు, డ్రై ఫ్రూట్స్ తినండి
- భోజనం తర్వాత కనీసం 10–15 నిమిషాలు నడవండి
- కూల్‌డ్రింక్స్‌కు బదులుగా మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగండి
- భోజనం చేసే సమయంలో మొబైల్, టీవీలకు దూరంగా ఉండండి
- ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు ఉపయోగించండి

ఆరోగ్యమే మహాభాగ్యం
బరువు పెరగడానికి పెద్ద కారణాలు ఎప్పుడూ పెద్దవే కావాల్సిన అవసరం లేదు. రోజూ మధ్యాహ్నం సమయంలో చేసే చిన్న చిన్న పొరపాట్లే క్రమంగా ఊబకాయానికి దారి తీస్తాయి. కాబట్టి ఈ అలవాట్లను ఇప్పుడే మార్చుకుంటే ఆరోగ్యకరమైన జీవనశైలి మీ సొంతమవుతుంది.
చిన్న మార్పులు... పెద్ద ఫలితాలు...

# విద్యార్థులకు ఉచిత
# నోటు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

- కీ.శే. నాగ అరవింద్ జ్ఞాపకార్థం నామాల దంపతుల వితరణ..
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దాతలు
- సర్పంచ్ శ్రీనివాస్ రావు చేతుల మీదుగా పంపిణీ
- దాతల సేవలు స్ఫూర్తిదాయకం -- హెచ్ఎం బి. శంకర్



**ములకలపల్లి, జూన్ 18 (ప్రజా ప్రతిభ):**

మండలంలోని తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ రావు అన్నారు. పాఠశాలలో కీ.శే.



నాగ అరవింద్ జ్ఞాపకార్థం నామాల ప్రసాద్, నామాల కుమారి దంపతులు అందించిన ఆర్థిక సహాయంతో కొనుగోలు చేసిన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లను బుధవారం విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా ఘనంగా పంపిణీ చేశారు. గత విద్యా సంవత్సరంలోనే తిమ్మంపేట పాఠశాల నిర్వహణ, విద్యార్థుల ప్రగతిని గమనించిన నామాల ప్రసాద్, కుమారి దంపతులు పాఠశాల ఆవరణలో గచ్చు (ఫ్లోరింగ్) పనులను వితరణగా చేయించారు. అదే సమయంలో భవిష్యత్తులో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎలాంటి సహాయం కావాలన్నా అందిస్తామని వారు మాట ఇచ్చారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శంకర్ విద్యార్థుల అవసరాలను దాతల దృష్టికి తీసుకెళ్లగా, వారు తక్షణమే స్పందించి నోటు పుస్తకాలు, స్టేషనరీ కొనుగోలుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి పెద్ద మనసుతో ఆర్థిక సహాయం అందించిన నామాల ప్రసాద్, కుమారి దంపతుల సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రధానోపాధ్యాయులు బి. శంకర్ ఆనందం వ్యక్తం చేశారు. వీరి స్ఫూర్తితో మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ప్రగతికి తోడ్పడాలని ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ వితరణ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల, సురేష్, ప్రశాంత్, గ్రామ ప్రముఖులు పుప్పాల గోపి మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భద్రాచలం డిగ్రీ కళాశాలలో
# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణ ప్రారంభం

- డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు
- ఏఐ పరిజ్ఞానం భవిష్యత్‌కు మార్గదర్శి - ప్రొఫెసర్ జాన్ మిల్టన్

**భద్రాచలం,జూన్18( ప్రజా ప్రతిభ)ం**

విద్యార్థినీ విద్యార్థులు తమ చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగతం చేసుకొని జీవితంలో వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆచార్య జాన్ మిల్టన్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం నాడు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుబంధ మెంటల్ షిప్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ఐదవ సెమిస్టర్ లో భాగంగా తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్నల్ షిప్ కార్యక్రమంలో మాస్టర్ ట్రేని శ్రద్ధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ లెర్నింగ్, పరిజ్ఞాన వినియోగంపై విద్యార్థినీ విద్యార్థులకు 18 ,19 తేదీలలో రెండు రోజులు పాటు శిక్షణ అందిస్తారని, ఈ శిక్షణ తరగతులకు డాక్టర్ బి వి రావు, డాక్టర్ శ్రీలత, రమేష్ లు నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ హవిలా , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## నింగి మురిసింది.. నేల పులకించింది

- మృగశిర మురిపెం దాటి..
ముసురు జల్లుల్లో మురుస్తున్న ముంగిళ్లు



భానుడి భగభగలకు చరమగీతం పాడుతూ, మృగశిర కార్తె తెచ్చిన తొలి చినుకుల తడి ఆరిపోకముందే... ప్రకృతి ఇప్పుడు సరికొత్త మేఘ వర్ణ శోభితాన్ని సంతరించుకుంది. జూన్ ద్వితీయార్థంలో రుతుపవనాలు పూర్తిస్థాయిలో స్థిరపడటంతో, దోబూచులాడిన ఎండలు మటుమాయమై నింగి–నేల ఏకమయ్యే వర్షకాల వైభవం కళ్లముందు సాక్షాత్కరిస్తోంది.

**ఆకుపచ్చని ఆశల హరివిల్లు**

మృగశిర కార్తె ఇచ్చిన భరోసాతో సాగు సరంజామా సిద్ధం చేసుకున్న అన్నదాత, ఇప్పుడు నల్లమబ్బుల రాకతో మరింత ఉత్సాహంగా పొలంలోకి అడుగుపెట్టాడు. ఎటు చూసినా విత్తనాలు నాటే హడావుడి, వరి నార్లు పోసే శ్రమ జీవుల సందడి పల్లెల్లో కొత్త చైతన్యాన్ని నింపుతోంది. ఎండిపోయిన వాగులు, వంకలు జీవకళను సంతరించుకుంటుంటే... రైతన్నల కళ్లల్లో ఆకుపచ్చని ఆశల హరివిల్లు కనిపిస్తోంది. ఈ సమృద్ధిగా కురుస్తున్న ముసురు జల్లులు రాబోయే అద్భుతమైన పంట దిగుబడికి శుభసూచికలు.

**జీవవైవిధ్యానికి జీవం.. పుడమికి పచ్చని తివాచీ..!**

ఈ నిలకడైన ముసురు కేవలం మనుషులకే కాదు, సమస్త జీవకోటికి పునర్జన్మ లాంటిది. నిన్నటివరకు ఎండల దెబ్బకు మాడిపోయిన అడవులు, కొండకోనలు ఇప్పుడు లేత పచ్చదనాన్ని అద్దుకుంటున్నాయి. వలస పక్షుల కిలకిలరావాలు, నదుల గలగలలు ప్రకృతి మాత జరుపుకుంటున్న ఉత్సవాన్ని తలపిస్తున్నాయి. కీటకాలు, పశుపక్ష్యాదులు సైతం తమకు కావలసిన ఆహారం, నీరు సమృద్ధిగా దొరుకుతుండటంతో స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. కాంక్రీట్ వనాల మధ్య నలిగిపోయే నగర జీవులకు కూడా, రోడ్డు పక్కన తడిసిన చెట్ల ఆకులు, చల్లని గాలి ప్రకృతితో విడదీయరాని బంధాన్ని గుర్తుచేస్తూ పులకరింపజేస్తున్నాయి.

**ప్రకృతి ఒడిలో సరికొత్త సేదతీరడం**

పట్టణాలైనా, పల్లెలైనా ఉక్కపోత శకం ముగిసి, చల్లని గాలులు, నిరంతర జల్లుల ముసురుతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. నిత్యం పరుగులతో అలసిపోయే యాంత్రిక జీవనానికి ఈ వర్షపు జల్లులు ఒక మధురమైన విరామ చిహ్నాలు. అద్దాల కిటికీల వెనుక నుండి చూసినా, కప్పు వేడి కాఫీ తాగుతూ ఆస్వాదించినా ఈ కాలం ఇచ్చే అనుభూతి వర్ణనాతీతం.

**సవాళ్లు–సమస్యలు.. అప్రమత్తతే రక్ష**

ప్రకృతి అందించే ఈ పరవశం వెనుక కొన్ని సవాళ్లు కూడా పొంచి ఉన్నాయి. వర్షాలు నిలకడగా సాగుతున్న ఈ తరుణంలోనే కాలానుగుణంగా వచ్చే వ్యాధులు (సీజనల్ ఫీవర్స్) పంజా విసిరే ప్రమాదం ఉంది.

ప్రజల బాధ్యత: ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమలు ప్రబలకుండా జాగ్రత్తపడటం, కాచి చల్లార్చిన నీటిని తాగడం.

ప్రభుత్వాల విధి: నగరాలు, పట్టణాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థను పర్యవేక్షించడం, లోతట్టు ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేయడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడం.

**సమర్పణ:**

మృగశిర కార్తె ఒక ఆశను రేకెత్తిస్తే... ఆ తర్వాతి కాలం ఆ ఆశను నిజం చేసే బాధ్యతను తీసుకుంటుంది. నిలకడగా కురుస్తున్న ఈ అమృత ధారలను ఒడిసి పట్టుకుంటూ, భూగర్భ జలాలను పెంచుకుంటూ, పర్యావరణాన్ని కాపాడుకుంటూ... ఈ వర్ష రుతువును మనసారా ఆస్వాదిద్దాం, సంపూర్ణంగా జీవిద్దాం!

**సంపాదకులు :**
**'ప్రజా ప్రతిభ' చీఫ్ ఎడిటర్ దానూరి శ్రీనివాసరావు**

# వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి



ఎర్రుపాలెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ) -:

నవ శకం ఆధ్వర్యంలో 50 వ, వైద్య శిబిరాన్ని ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామం నందు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ వైద్య శిబిరానికి నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ , రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి , నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూసుపల్లి తిరుమల రెడ్డి , రాజుపాలెం మాజీ సర్పంచ్ దోమందుల నాగేష్, నవ శకం ఎర్రుపాలెం మండల అధ్యక్షులు మారబత్తుల మోహన్ రావు , సొసైటీ సీఈవో మోహన్ రావు , కన్న ఏడుకొండలు, అంబటి హనిమిరెడ్డి , వేమిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, నవ శకం సభ్యులు ముల్లంగి లాజరు మరియు పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# గీతాంజలి ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

## స్థానిక వ్యాపారాల అభివృద్ధికి తోడ్పాటు అందిద్దాం

## పట్టణ అభివృద్ధికి కొత్త వ్యాపార సంస్థలు దోహదం: వెంకట్రావు



భద్రాచలం, జూన్ 18( ప్రజా ప్రతిభ):

భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గీతాంజలి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పాటవడం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడానికి దోహదపడుతుందని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహార సేవలు అందిస్తూ వ్యాపార సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ శంకర్రావు, గుప్తా, పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, అరికెళ్ల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, రాము, యువ నాయకుడు గాడి విజయ్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారుద

# విత్తన దుకాణాలు తనిఖీ



తల్లాడ, జూన్ 18 ( ప్రజా ప్రతిభ ):

మండలంలో వ్యవసాయ శాఖ,టాస్క్ ఫోర్స్ఆధ్వర్యంలో పలు విత్తన దుకాణాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ ఎస్ఐ ఎన్ వెంకటక్రిష్ణ మాట్లాడుతూ సీడ్ డీలర్స్ ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలు మాత్రమే తీసుకొని రావాలని చెప్పడం జరిగింది. అనుమతి లేని విత్తనాలు అమ్మినచో చట్టపరమైన చర్యలు తీసుకొనబడునురైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని సూచించారు మండల వ్యవసాయ అధికారి తల్లాడ ఎండీ .తాజుద్దీన్ మాట్లాడుతూ రైతులు తప్పని సరిగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది నకిలీ, నాసిరకం విత్తనాల వల్ల నష్టపోకుండా ఉండేందుకు విత్తనాల కొనుగోలు సమయంలో ఈసూచనలుపాటించాలి:ప్రభుత్వ అనుమతి కలిగిన లైసెన్స్ దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తనాల ప్యాకెట్‌పై ఉన్నకంపెనీ పేరువంగడపు పేరు లాట్ నంబర్ మొలక శాతంగడువు తేదీఉత్పత్తి తేదీతప్పనిసరిగా పరిశీలించాలని ప్యాకెట్ సీల్ సరిగా ఉందో లేదో చూడాలని . తెరిచిన లేదా దెబ్బతిన్న ప్యాకెట్లు కొనుగోలు చేయకూడదు. గ్రామాల్లో కొందరు వ్యక్తులు లూజ్ విత్తనాలు విక్రయించే అవకాశం ఉంటుంది. ఇటువంటి లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదు. అధిక దిగుబడి పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు లేదా అనధికార విక్రేతల వద్ద విత్తనాలు కొనుగోలు చేయకూడదని .విత్తనాల కొనుగోలు చేసిన తర్వాత బిల్ రశీదు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచుకోవాలి. భవిష్యత్తులో సమస్యలు వచ్చినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుంది. రైతులు తమ ప్రాంతానికి, నేల రకానికిమరియువాతావరణపరిస్థితులకు అనుకూలమైన వంగడాలను మాత్రమే ఎంచుకోవాలి.మొలక పరీక్ష జరమినేషన్ చేయడం మంచిది. చిన్న పరిమాణంలో ముందుగా పరీక్షించు కోవాలి. సోషల్ మీడియా ప్రచారాలు లేదా తప్పుడు హామీలను నమ్మి విత్తనాలు కొనుగోలు చేయరాదు.నకిలీ లేదా నాసిరకం విత్తనాలపై అనుమానం ఉంటే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలి. హెచ్ టీ కాటన్ విత్తనాలుసాగు చేయుటకు ప్రభుత్వ అనుమతి లేదు అని ఎచ్ కాటన్ అమ్మిన కొనుగోలు చేసిన నిబంధనల ప్రకారం చర్యలుతీసుకొనబడుతుందని మండల వ్యవసాయ శాఖ మరియు సీడ్ టాస్క్ ఫోర్స్ తెలిపారు.

# ఉద్దీపకం వర్క్‌బుక్‌లతో గిరిజన విద్యార్థుల విద్యా నైపుణ్యాల మెరుగుదల

## ఆశ్రమ, జీపీఎస్ పాఠశాల విద్యార్థులకు గుణాత్మక విద్య లక్ష్యం

## బేస్ లెవెల్ బలోపేతానికి ప్రత్యేక ఉద్దీపకం వర్క్‌బుక్‌లు

## 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం తెలుగు, ఇంగ్లీష్, గణితంపై ప్రత్యేక దృష్టి

## ఈ ఏడాది ఇంగ్లీష్ వర్క్‌బుక్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్న ఐటీడీఏ

భద్రాచలం, జూన్ 18( ప్రజా ప్రతిభ)

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం కోసం కనీస సామర్థ్యాలను విద్యార్థుల్లో మెరుగు పరిచి, పిల్లల బేస్ లెవెల్ పునాది గట్టిగా ఉండాలంటే నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉద్దీపకం వర్క్ బుక్ రూపొందించి అమలు చేయడం వలన విద్యార్థుల విద్యా నైపుణ్యాలు పెరిగి చాలావరకు సత్ఫలితాలు సాధించామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని పి ఎం ఆర్ సి భవనము లోని సమావేశ మందిరంలో ఎస్జిటి ఉపాధ్యాయులు ఏ హెచ్ ఎస్, ఏపీఎస్ ,జిపిఎస్ పాఠశాలలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి మరింత మెరుగు పరచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ తయారు చేయడానికి ఉపాధ్యాయులు రూపొందిస్తున్న ప్రణాళికల పలు అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినందున విద్యార్థులకు కనీస సామర్థ్యాలు అర్థమయ్యే రీతిలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే సలహాలు సూచనలు తీసుకొని ఈ ఉద్దీపకం వర్క్ బుక్స్ రూపొందించడం వలన మూడు, నాలుగు, ఐదవ తరగతి పిల్లలకు గుణకాహారాలు, బాగాహారాలు, పిల్లల యొక్క విద్య పరంగా నైపుణ్యాలు కొంతవరకు పిల్లలు అర్థం చేసుకొని సొంతంగా చదవడం రాయడం మరియు వాటి సారాంశాలు విద్యార్థినీ విద్యార్థులు చాలావరకు అర్థం చేసుకోవడం వలన వారి యొక్క బేస్ లెవెల్ విద్యాభ్యాసం మెరుగుపడిందని, ఈ సంవత్సరం జిపిఎస్ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకే కాకుండా ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు కూడా ప్రత్యేకంగా



ఉద్దీపకం వర్క్ బుక్ రూపొందిస్తున్నామని, అందులో 01,02 తరగతులకు తెలుగు ఇంగ్లీష్ మరియు గణితం కలిపి రూపొందిస్తున్నామని, అలాగే గత సంవత్సరం మూడో తరగతికి మాత్రమే గణితం లోని అంశాలు అర్థం చేసుకునేలా రూపొందించామని కానీ ఈ సంవత్సరం గణితంతో పాటు ఇంగ్లీష్ వర్క్ బుక్ కూడా ప్రత్యేకంగా రూపొందిస్తున్నామని, అదేవిధంగా నాలుగు, ఐదు తరగతులకు గణితంతో పాటు ఇంగ్లీష్ వర్క్ బుక్ రూపొందించి, విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను పరీక్షించడానికి కొత్తగా కొన్ని పదాలు చేర్చడం జరిగిందని అన్నారు. అదేవిధంగా 7,8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటినుండే కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన అంశాలు తెలుసుకునేలా బుక్ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గిరిజన సంక్షేమశాఖలో పనిచేయుచున్న ఎస్జిటి టీచర్ల ద్వారానే 60 రోజులపాటు నిశితంగా పరిశీలించి వర్క్ బుక్ రూపొందిస్తున్నామని అన్నారు. దీనిలోని అంశాలు చాలా సులభంగా విద్యార్థులు అవగాహన చేసుకునే విధంగా ప్రత్యేకంగా తయారు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన, ఏ సి ఎం ఓ రమేష్ ఏపీఎస్, జిపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం వేస్తాం

## సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

## సారపాక తాళ్లగొమ్మూరు గోదావరి పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు

## అనుమతి లేకుండా ఇసుక నిల్వలు, ర్యాంపుల ఏర్పాటుపై కఠిన చర్యలు

## అధికారిక సొసైటీ ఇసుక ర్యాంపుల నుంచే ఇసుక సరఫరా చేయాలని ఆదేశం

## అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు సూచన

భద్రాచలం, జూన్ 18( ప్రజా ప్రతిభ)

అధికారికంగా సొసైటీ సభ్యులు నడుపుకునే ఇసుక ర్యాంపు నుండే ఇసుక సరఫరా కావాలే తప్ప మైనింగ్ అధికారులు మరియు సొసైటీ సభ్యులు అనుమతి లేకుండా గోదావరి ఇసుకను తరలించడం గాని, ఇష్టానుసారంగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసుకొని ఇసుక నిలువలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం నాడు ఉదయం సారపాక లోని తాళ్ల గొమ్మూరు గోదావరి పరిసరాలలోని ఇసుక నిల్వలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ అధికారులకు పలు సూచనలు ఇస్తూ సోంపల్లి అధికారిక ఇసుక ర్యాంపుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అలాగే అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలించి నిలువ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. సొసైటీ సభ్యులు అధికారికంగా నిర్వహించే ఇసుక ర్యాంపులు నుండే ఇసుక సరఫరా కావాలని, అక్రమంగా ఇసుక తరలించకుండా గోదావరి ఇసుక ఉన్న ప్రదేశాలలో కంచెలు కానీ, కందకాలు కానీ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.



రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు తప్పనిసరిగా గోదావరి పరిసరాలలోని కరకట్ట ప్రదేశాలలో 24 గంటలు ఇసుక అక్రమంగా తరలించకుండా నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా సభ్యుల అనుమతి లేకుండా అనధికారికంగా ఇసుకను తరలించే వారి వాహనాలను సీజ్ చేసి ఇసుక సరఫరా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలని అన్నారు. ఇకనుండి తప్పనిసరిగా ఏదో ఒక సమయంలో ఇసుక ర్యాంపులను తనిఖీ చేస్తూ ఉంటానని, అధికారికంగా ఇసుక ర్యాంపులు నిర్వహించే సభ్యులు అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీగా మీయొక్క ఇసుక ర్యాంపులను నడుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి సమ్మయ్య మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ‘చలో కొడంగల్’ పోస్టర్ ఆవిష్కరణ

## - జూలై 1న ఎల్ హెచ్ పి ఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ మహాసభ

టేకులపల్లి, జూన్ 18( ప్రజా ప్రతిభ ):

లంబాడి హక్కుల పోరాట సమితి 30వ ఆవిర్భావ దినోత్సవ మహాసభను పురస్కరించుకుని ‘చలో కొడంగల్’ పోస్టర్‌ను బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా లాలు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జూలై 1, 2026న కొడంగల్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించనున్న మహాసభకు లంబాడీ జాతి బిడ్డలు భారీ సంఖ్యలో తరలిరావాలని రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. బహుజన విప్లవ కెరటం మారోజు వీరన్న ఆలోచనలతో 1997 జూలై 1న స్థాపించబడిన ఎల్ హెచ్ పి ఎస్ 29 సంవత్సరాల పోరాటాన్ని పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది అన్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్య నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ కుశా నాయక్, మండల అధ్యక్షుడు మూడ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ 3000కు పైగా తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం, తెలంగాణలో ఎస్టి రిజర్వేషన్‌ను 6శాతం నుండి 10 శాతం కి పెంచడం, తండాల అభివృద్ధి కోసం నిరంతర ఉద్యమాలు చేయడం ఎల్ హెచ్ పి ఎస్ ఘనతగా పేర్కొన్నారు. మహాసభ ప్రధాన డిమాండ్లు: ఎస్టీలు సాగు చేస్తున్న పోడు భూములకు శాశ్వత



పట్టాలు ఇవ్వాలి. కేంద్రంలో ఎస్టి రిజర్వేషన్‌ను 7.5శాతం నుండి 14 శాతం కి పెంచాలి. గోర్బోలి భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలి .ఎస్టీలను 10శాతం రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. దేశవ్యాప్తంగా బంజారాలను ఎస్టీజాబితాలో చేర్చాలి”మా తండాల్లో మా రాజ్యం మేమెంత మందిమో మాకు అంత వాటా”అనే నినాదంతో రాజ్యాధికార సాధన కోసం జాతి ఐక్యతను చాటాలని నాయకులు కోరారు. 29 ఏళ్ల పోరాట చరిత్రను స్మరించుకుంటూ, 30వ సంవత్సరంలో భూమి హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం కొడంగల్ గడ్డపై జాతి శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోడ మంచా నాయక్, భూక్యా ధల్సింగ్ నాయక్, రమేష్ నాయక్, నగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణంలో అక్రమాల ఆరోపణలు

తిరుమలాయపాలెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తూ అవినీతి జరుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న భవనానికి కొత్త నిర్మాణ సామగ్రి వినియోగించాల్సి ఉండగా, పాత పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ పునాది రాళ్లను ఉపయోగిస్తున్నారని విమర్శిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన పాత పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ తొలగింపు సమయంలో వచ్చిన రాళ్లను నిర్మాణ పనుల్లో వినియోగిస్తున్నారని, ఖర్చులు తగ్గించుకుని లాభాలు పొందేందుకు కాంట్రాక్టర్ ఈ చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరైనప్పటికీ నాసిరకం నిర్మాణ పనులు చేపడుతున్నారని, దీనివల్ల భవన నాణ్యత దెబ్బతిని భవిష్యత్తులో ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని మహిళా సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనులపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంపై కూడా గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నిర్మాణ పనులను నిలిపివేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన మెటీరియల్‌తో భవనం నిర్మించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# నెల రోజుల నుండి రాని మిషన్ భగీరథ త్రాగునీరు



మధిర, జూన్ 18 (ప్రజా ప్రతిభ):

**పైపులు లీకేజై నీరు కలుషితమైన పట్టించుకోని గుత్తేదారు**
**మండలంలో 17 గ్రామాలకు త్రాగునీటికి కటకట**
**చచ్చిన కప్పలు చాపలు బల్లులు పాసి మురికితో విడుదల**
**ఫిల్టర్ చేయకుండా పేట చెరువు నుండి మురికి నీళ్లు సరఫరా**
**మధిర నియోజకవర్గం మొత్తం వైరా రిజర్వాయర్ నుండి స్వచ్ఛమైన నీరు పంపిణీ**
**మండలంలో పేట చెరువు నీళ్లే ఎందుకు పంపిణీ చేస్తున్నారు**
**అధికార పార్టీ నాయకుల లబ్ది కోసమా**
**కలుషితమైన నీటిని విడుదల చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమా**
**వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు**
**పైపుల మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలి, అధికారులు నిద్రపోతున్నారా**
**సిపిఎం పార్టీ మదిర నియోజకవర్గ ఇన్చార్జి మడిపల్లి గోపాలరావు**

ఎర్రుపాలెం, మధిర నియోజక వర్గంలో వైరా రిజర్వాయర్ నుండి మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరును అందిస్తుంటే ఎరుపాలెం మండలం మామునూరు పేట చెరువులో నీళ్లు ఉన్నవి ఉన్నట్లు ఫిల్టర్ చేయకుండా కలుషితమైన నీటిని మండలంలోని 17 గ్రామాలకు ఎందుకు పంపిణీ చేస్తున్నారో చెప్పాలని అధికార పార్టీ నాయకుల స్వార్థం సంపాదన కోసం చచ్చిన కప్పలు చేపలు బల్లులు పాసితో కూడిన మురికి దుర్వాసన కలిగిన నీరు సరఫరా చేస్తుంటే అధికారులు కళ్ళు మూసుకొని నిద్రపోతున్నారని సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి మడుపల్లి గోపాలరావు ప్రశ్నించారు. మండల పరిధిలోని మామునూరు పేట చెరువు వద్ద నిర్మించిన నీటిని శుద్ధి చేసే ఫిల్టర్ పంప్ హౌస్ ను సిపిఎం పార్టీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయాలని ధర్నా చేసినా ప్రజా ప్రతినిధులు, అధికారులలో మార్పు రాలేదని విమర్శించారు. జిల్లా మొత్తం మిషన్ భగీరథ ద్వారా త్రాగునీళ్లు సరఫరా చేస్తుంటే భట్టి నియోజకవర్గమైన ఒక్క ఎరుపాలెం మండలంలో మాత్రమే 17 గ్రామాలకు పేట చెరువు నుండి ఫిల్టర్ చేయని నీటిని ఎందుకు సరఫరా చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల లబ్ధి కోసం కాంటాక్ట్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. మిషన్ భగీరథ నీళ్ల పేరుతో పంపిణీ చేస్తున్న ఫిల్టర్ చేయని పేట చెరువు నీళ్ల సరఫరా అయ్యే పైపులు పగిలిపోయి నీళ్లు రావడం లేదని ప్రజలు తెలిపారన్నారు. కలుషితమైన పేట చెరువు నీళ్లు త్రాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల కంటే కలుషితమైన నీరు త్రాగి ప్రజలు ఎక్కువ అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. మండలం లో 17 గ్రామాల ప్రజలకు అందిస్తున్న పేట చెరువు నీళ్లు మాకొద్దని ప్రజలు వాపోతున్నారని అన్నారు. వైరా రిజర్వాయర్ నుండి వచ్చే మిషన్ భగీరథ నీళ్లను మాత్రమే అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు. అధికారులు మొద్దు నిద్రని విడనాడి పైపులు పగిలిపోయి లీకేజీ అవుతున్న పైపులకు మరమ్మతులు చేసి నీళ్లు కలుషితం కాకుండా స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, షేక్ లాలా,కన్నెబోయిన శ్రీను, పొట్టెటి వెంకట నారాయణ రెడ్డి,కరీం, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆధారాలు లేని ఆరోపణలు ఆపండి, ఖమ్మం జిల్లా అభివృద్ధిని చూడండి

**కేటీఆర్ అధికారం కోల్పోయిన నిరాశలో జిల్లా మంత్రులపై అడ్డగోలు విమర్శలు**
**ప్రతిపక్ష హోదాను కూడా కాపాడుకోలేక అడ్డగోలు విమర్శలు**
**ఖబర్దార్ కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి**
**మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు. నరసింహా రావు**

మధిర, జూన్ 18 (ప్రజా ప్రతిభ):



ఖమ్మం జిల్లా మంత్రుల పై మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి, రాజకీయ కక్షపూరితమైనవి. ఒక్కటంటే ఒక్క ఆధారమైనా లేకుండా ఒక బాధ్యతాయుతమైన మంత్రుల పై ఇలాంటి బురదజల్లే రాజకీయాలు చేయడం మీ స్థాయికి తగదు. గత పదేళ్ల మీ పాలనలో జరిగిన అవినీతి, వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ తప్పుడు కూతలు కూస్తున్నారు. మా జిల్లా మంత్రులును ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న నాయకులు,వారి నిజాయితీని ప్రశ్నించే హక్కు మీకు లేదు. ?కాంట్రాక్టుల్లో అవినీతి జరిగిందని మాట్లాడుతున్నారే, దానికి సంబంధించిన ఒక్క కాగితమైనా మీ దగ్గర ఉందా మీడియా ముందు చూపించగలరా? కేవలం ప్రెస్ మీట్లలో హెడ్‌లైన్స్ కోసం, మీ ఉనికిని చాటుకోవడం కోసమే ఈ అబద్ధాల ప్రచారం చేస్తున్నారని తెలంగాణ సమాజానికి తెలుసు. ?ఖమ్మం జిల్లా ప్రజలు మీ అబద్ధాలను నమ్మే స్థితిలో లేరు, గత ఎన్నికల్లోనే మీకు మరియు మీ పార్టీకి వారు తగిన బుద్ధి చెప్పారు. మీ హయాంలో జరిగిన కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ లాంటి అసలు సిసలైన స్కామ్‌ల సంగతి ఏంటో ముందు సమాధానం చెప్పండి. సొంత తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎదుటివారిపై అపవాదులు వేయడం మీ అలవాటుగా మారిపోయింది. మా మంత్రులు ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చారు. జిల్లా గడ్డపై వారు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గాల అభివృద్ధిని చూసి ఓర్వలేకే మీలో ఈ అసూయ పుడుతోంది. ?తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుంటే, దాన్ని జీర్ణించుకోలేక ప్రతి చిన్న విషయానికి రాజకీయం చేస్తున్నారు. ?కేటీఆర్ హంగామా చేయడం కాదు, దమ్ముంటే మీ ఆరోపణలపై నిజమైన రుజువులు తీసుకురండి. ?ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మేము హెచ్చరిస్తున్నాము. మీ అడ్డగోలు విమర్శలను జిల్లా ప్రజలతో పాటు, తెలంగాణ సమాజం మొత్తం తీవ్రంగా ఖండిస్తోంది. ?ఇప్పటికైనా నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం నేర్చుకోండి, ఇలాంటి చౌకబారు రాజకీయాలు మానుకోండి. మీ అబద్ధాల కోటలు త్వరలోనే బద్దలవుతాయి, ప్రజల ముందు మీ నిజస్వరూపం పూర్తిగా బయటపడుతుంది. ?నోటికి వచ్చినట్టు మాట్లాడటం ఆపి, ఆధారాలు ఉంటే చూపించండి... లేదంటే పాలేరు ప్రజలకు, మంత్రి లకు బేషరతుగా క్షమాపణ చెప్పాల్సి వస్తుందని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పేర్కొన్నారు.

# రాజరాజేశ్వరి గుడి వద్ద సోలార్ లైట్ ఏర్పాటు

**ముందుకు వచ్చిన గ్రామపంచాయతీ పాలకవర్గం**
**తీరిన చీకటి సమస్య - భక్తుల హర్షం**
**ప్రజల ఇబ్బందులు తీర్చిన సర్పంచ్ వగ్గెల రాధా**
**ఉపసర్పంచ్ చిటికె లక్ష్మీ కుమారి**

ములకలపల్లి, జూన్ 18 (ప్రజా ప్రతిభ):

మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ కేంద్రంలో ఉన్న ప్రముఖ శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో భక్తులు, స్థానిక ప్రజల సౌకర్యార్థం సరికొత్త సోలార్ లైట్‌ను ఏర్పాటు చేశారు. గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ వగ్గెల రాధా మరియు ఉప సర్పంచ్ చిటికె లక్ష్మీ కుమారి దగ్గరుండి ఈ సోలార్ లైట్ ఏర్పాటు పనులను పూర్తి చేయించారు. రాజరాజేశ్వరి ఆలయ పరిసర ప్రాంతాలలో రాత్రి సమయాల్లో సరైన వెలుతురు లేకపోవడం వల్ల భక్తులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు సర్పంచ్, ఉపసర్పంచ్‌ల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన పంచాయతీ పాలకవర్గం, విద్యుత్ కోతలు ఉన్నా నిరంతరాయంగా వెలుగులు ఇచ్చేలా ఆలయ ప్రధాన కూడలి వద్ద ఈ సోలార్ లైట్‌ను అమర్చింది. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మాట్లాడుతూ.. కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి, అన్ని వార్డుల సమాంతర అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయం వద్ద సోలార్ లైట్ ఏర్పాటు చేయడం వల్ల రాత్రి వేళల్లో భక్తులకు, బాటసారులకు ఎంతో సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. తమ సమస్యను త్వరగా పరిష్కరించి, లైట్లు వేయించినందుకు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు సర్పంచ్ వగ్గెల రాధా, ఉపసర్పంచ్ లక్ష్మీ కుమారిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఆలయ పూజారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రవి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 18.

బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భుక్యా రవి నాయక్ కుమారుడికి ఇటీవల అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న క్రమంలో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చిన్న ఆపరేషన్ నిర్వహించి డిశ్చార్జ్ చేశారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య భూక్యా రవి నాయక్ స్వగ్రహానికి వెళ్ళి వారి కుమారుడిని పరామర్శించి మనోధైర్యం కల్పించి పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,సొసైటి చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు,కొత్తపేట సర్పంచ్ భుక్యా ప్రవీణ్ నాయక్,సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ తదితరులు ఉన్నారు.



## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా




తక్కెళ్ళపాడు జూన్ 18 (ప్రజా ప్రతిభ)

గ్రామానికి చెందిన ఏడ వ, వార్డు మెంబర్ కూరపాటి మరియమ్మ, జయరావుల కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధువు మైనా ను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులను కలసి శుభాకాంక్షలు తెలియజేసిన మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ . అదేవిధంగా చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన ఖమ్మం సురేష్ నూతన గృహప్రవేశం కార్యక్రమం మరియు పంచల క కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేసి చిన్నారులను ఆశీర్వదించినారుఈ కార్యక్రమం విచ్చేసిన తుపాకుల నాగేశ్వరరావు, తోటపల్లి బాలరాజు, గొల్లపూడి యాకోబు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరు తప్పనిసరి

**మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి**

ఎర్రుపాలెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):



భావిభారత ప్రధాని ఎల్ఓపి నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చబడును కావున ఈ కార్యక్రమానికి అందరూ సకాలంలో హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించు కుందామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు మండల సర్పంచులు నష్ట ఇంచార్జిలు యూత్ మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

**పౌరులకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్**
**నేరస్తుల పై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం**
**అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం**
**విలేకరుల సమావేశంలో మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ**




మధిర, జూన్ 18 (ప్రజా ప్రతిభ):

శాంతిభద్రతలకు విద్యార్థులు కలిగించే వ్యక్తులపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై అమర్ల పూడి విశ్వతేజ అన్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ లో రూరల్ సీఐ మధు ఆదేశాలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరస్థులకు ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండదని కేవలం పౌరులకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. ఇసుక అక్రమ రమాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాథం కల్పించినా, కోడిపందాలు, జూదం నిర్వహించినా తనకు సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ న్యూస్):



మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామంలో నిర్వహించిన వేలుపమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

కార్యక్రమంలో రామ్ నర్సింహా రెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామీణ సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణే మన బాధ్యత. ఆకినపల్లి గ్రామంలో వేలుపమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ఆశీస్సులు పొందారు.

## విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతానికి విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**దమ్మపేట, జూన్ 18, (ప్రజా ప్రతిభ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో గల మల్లారం శివారులో సుమారు 80 కుటుంబాలు పైగా ఆరు సంవత్సరాలుగా కరెంట్ సదుపాయం లేకుండా నివాసం ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి దమ్మపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు పగడాల రాంబాబు, కక్కిరాల రమేష్ తదితర నాయకులు తెలియజేసి గత పది రోజుల క్రితం విద్యుత్ శాఖ ఏఈ సమక్షంలో అక్కడ నివాసం ఉంటున్న వాసులకు ప్రభుత్వం ఒక కిలోమీటర్ పరిధిలో గల నివాసల కు ఎలాంటి చార్జీలు లేకుండా కరెంట్ లైన్ సదుపాయం చేసే అవకాశం కల్పించిందని తెలియజేశారు. ఇచ్చిన హామీ మేరకు గురువారం 20కి పైగా కరెంటు స్తంభాలను ఆ నివాసల మధ్య పాతించారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు మాట్లాడుతూ కరెంట్ లేని ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించే విషయం అని, ఇప్పటికే తమ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్న తరుణంలో, విద్యుత్ సౌకర్యం లేని దూర ప్రాంతాలకు కూడా కరెంటు లైన్లు చార్జీలు లేకుండా చేస్తున్న తీరు దేశంలో ఎక్కడ లేదు అన్నారు. చార్జీలు లేకుండా కిలోమీటర్ పరిధిలో గల ప్రాంతాలకు కరెంట్ లైన్ లాగి విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి క్యాబినెట్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రూపా రాంబాబు, చిన్నశెట్టి గోపి, అప్పారావు, మళ్ళా చిన్నా, మణికంఠ తదితరులు ఉన్నారు.ద

## మధ్యాహ్నం భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం

### పదివేల రూపాయలు వేతనాలు పెంచాలి




**చమ్మపేట జూన్ 18, (ప్రజా ప్రతిభ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మధ్యాహ్నం భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం పదివేల రూపాయలు వేతనం పెంచి అమలు చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల మెనూ చార్జీలు 25 రూపాయలకు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ జగపతికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ వంట కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో గత 24 సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కనీస వేతనాలు ఇవ్వటం లేదని అన్నారు. ఇప్పటి మెనూ ను పాఠశాలలో విద్యార్థులకు వండి పెట్టాలంటే పెరిగిన ధరలతో సాధ్యపడదని అన్నారు. వంట గ్యాస్ కు మధ్యాహ్నం భోజనం పథకంలో బడ్జెట్ నిధులు కేటాయించకపోవడం వలన గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో వంటలు ఎలా చేస్తారని అన్నారు. వంట గ్యాస్ కు కోడిగుడ్లకు ప్రభుత్వమే పాఠశాలలకు నేరుగా సరఫరా చేయాలని రాజకీయ ఒత్తులకు లోబడకుండా పాతవారిని తొలగించకూడదని,వంట కార్మికులకు గుర్తింపు కార్డులు రెండు జతల యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు , మధ్యాహ్న భోజన వర్కర్ సీనియర్ మండల అధ్యక్షురాలు సత్యవతి కార్యదర్శి శ్రీదేవి రోజా జయలక్ష్మి సుగుణ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు..

### నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు



**తిరుమలయపాలెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ)**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో గురువారం వ్యవసాయ, పోలీసు అధికారులు సంయుక్తంగా విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి, ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, 'ఓ' ఫామ్‌లు, జీఓటీ నివేదికలు, కంపెనీలు మరియు డీలర్ల లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. విత్తనాల కొనుగోలు సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకుని భద్రపరచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు నిబంధనల మేరకు రికార్డులను నిర్వహించాలని, లైసెన్సులు ప్రదర్శనలో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట చిరు వ్యాపారులకు అభయహస్తం

### పంచాయతీ స్థలంలో షాపుల నిర్మాణానికి ముగ్గు పోసిన పాలకవర్గం





**దమ్మపేట జూన్ 18,( ప్రజా ప్రతిభ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి చెందిన స్థలంలో షాపుల నిర్మాణానికి ఇప్పటికే గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి ఉంది. గురువారం భూమి పూజ నిర్వహించి షాపులు నిర్మాణం చేయుటకు ఇంజనీర్ చే ముగ్గు పోశారు. 9 సం.ల క్రితం వరకు ఇట్టి స్థలంలో సంత నిర్వహించబడేది. ప్రస్తుతం సంత కొట్టులు రాజీవ్ గాంధీ సెంటర్ వైపు మళ్ళడం తో ఖాళీగా ఉన్న ఇట్టి పంచాయతీ ప్రదేశంలో కొత్తగా ఏర్పడిన పంచాయతీ పాలకవర్గం దృష్టి సారించి శుభ్రం చేయించి, షాపులు నిర్మాణం కొరకు గురువారం గ్రామ పెద్దల సమక్షంలో మొత్తం 19 షాపులకు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బండి అనంత్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా దమ్మపేట ప్రధాన రహదారి ఇరువైపుల గల డ్రైనేజీలపై ఆక్రమణ చేసిన వ్యాపారులకు నోటీసులు పంపించి ఖాళీ చేయాలని చెప్పడంతో పూర్తిగా డ్రైనేజీ షాప్ లు నిర్వహిస్తున్న వ్యాపారులు తమకు ప్రత్యామ్నాయ స్థలం కావాలి అని సర్పంచ్ ని కోరినందున 19 షాపులకు లాటరీ ద్వారా లీజు కేటాయింపు మరియు అధికారిక నిబంధనలు తప్పనిసరి తో లీజు వ్యవధి, నెలవారీ అద్దె చెల్లింపులు, మరియు నిర్వహణ నియమాల పై త్వరలో ఎవరైతే పూర్తిగా డ్రైన్ల పై వ్యాపారం చేస్తున్న వారికి ముందుగా అవకాశం అని తెలియజేశారు. జూన్ 20 వ తేదీన దమ్మపేట ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రైన్ల ఆక్రమణలను జే. సి.బి తో తొలగిస్తామని చెప్పారు. ఇప్పటికే పలు మార్లు ప్రతీ షాప్ యజమానికి నోటీస్లు ఇచ్చామని, మైక్ పెట్టి ప్రచారం చేశాం అని, ఇక అవకాశం ఇవ్వలేము అని డ్రైన్ పై నుండి రోడ్డు మధ్యలో షాప్ బోర్డు లు కూడా తొలగించాలి అని తెలియజేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గ్రామస్తులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గోపి, ముక్తేశ్వరరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, దాసరోజు రామారావు, రామబ్రహ్మం, పండూరి వీరబాబు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, గట్ల సర్వేశ్వరరావు, శ్రీను, నాగరాజు, నల్లగట్ల సత్యంబాబు, వనమాల సూరిబాబు, ఏలూరి సత్తిబాబు, దేవయ్య, తిరువీధుల శ్రీను, పగడాల గోపి, భాస్కర్, పంచాయతీ సిబ్బంది మహాదేవ సాయి, కాకాని గణేష్, భీమా శ్రీనివాసరావు, కొప్పర్తి సింగ్ తదితరులు ఉన్నారు.

# ఎర్రుపాలెంలో ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ



**ఎర్రుపాలెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):**



తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్కే సుభానీ ఆధ్వర్యంలో మండల కేంద్రం ఎర్రుపాలెంలో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చలసాని విష్ణుమూర్తి పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రతిపాదించిన పాంచజన్యం అనే ఐదు ప్రధాన అస్త్రాలు తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి, సామాజిక తెలంగాణ స్థాపనకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ లక్ష్యాల సాధన కోసం ప్రతి తెలంగాణవాది కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ముందుకు రావాలని, తెలంగాణ ప్రజల ఆశీస్సులు, సహకారం పార్టీకి అందించాలని కోరారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ అబ్జర్వర్ అనిత చౌదరి, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు బానోత్ కిషన్ నాయక్, గుంటి సుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేంద్ర కుమార్, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి పగిడిపల్లి వినోద్, మధిర మండల బాధ్యులు కూరపాటి సురేష్, బోనకల్ మండల బాధ్యులు పులిమంతుల ప్రభు, నవీన్, ఖాదర్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

### ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

### ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**భద్రాచలం జూన్ 18 (ప్రజా ప్రతిభ )**
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా భద్రాచలం--చర్ల ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వాహనదారుల పత్రాలను పరిశీలించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేకంగా బ్రెత్ అనలైజర్ పరీక్షలు చేపట్టారు. రహదారి భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్ఐ తెలిపారు.
మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు న్యాయస్థానంలో హాజరు పరుస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ఉపయోగించాలని సూచించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం ట్రాఫిక్ పోలీసులు తరచూ ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తారని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# అంకూస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర

**జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ న్యూస్):**
చిట్యాల మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అంకూస్ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంకూస్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అంకూస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, పులి తిరుపతిరెడ్డి, మధు వంశీకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ న్యూస్):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఆయన చిట్యాల మండలం చల్లగరిక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.?ఈ సందర్భనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను, మధ్యాహ్న భోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వేసవి సెలవులు ఎలా గడిపారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనందున విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.?పాఠశాలలో మౌలిక వసతులు, సౌకర్యాలు అద్భుతంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి జ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని, ఉన్నత విద్యావంతులుగా మారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. లైబ్రరీ కార్డు నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యారులతో కలిసి భోజనం చేసి, వంటలు బావున్నాయని వంటవాళ్ళను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, తహసీల్దార్ వసంత రావు, ఎంపిడిఓ జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్ జంపయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ పాత్ర ఎంతో కీలకం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







**జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ న్యూస్):**

గురువారం హైదరాబాద్‌లోని గుర్రం గూడలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జయశంకర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సీసీఎఫ్ భవనాన్ని ముఖ్యమంత్రి హైదరాబాద్ నుండి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.ముఖ్యమంత్రి వర్చువల్ ప్రారంభోత్సవం చేసిన అనంతరం, జిల్లా కేంద్రంలోని నూతన కార్యాలయ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సిసీఎఫ్ ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు. జిల్లాలో సిసీఎఫ్ నూతన భవనం ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వన మహోత్సవ స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. నూతన సీసీఎఫ్ భవన నిర్మాణం జిల్లా అటవీ సంపద రక్షణకు మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే, కలెక్టర్ మరియు ఇతర అధికారులు కలిసి మొక్కలు నాటారు.
ఈ కార్యక్రమంలో చీఫ్ కన్సర్వేటర్ ప్రభాకర్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, అటవీ శాఖ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బలపాల కురవి ప్రైమరీ హెల్త్ సెంటర్‌లను పర్యవేక్షించిన

## బలపాల కురవి ప్రైమరీ హెల్త్ సెంటర్ లను పర్యవేక్షించిన డి ఎం అండ్ హెచ్ ఓ బృందం.

**మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం జిల్లా పల్స్ పోలియో మానిటరింగ్ బృందం కురవి బలపాల పి హెచ్ సి లను పర్యవేక్షించి ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ వద్దే బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 28 29 30 తేదీలలో నిర్వహించు పల్స్ పోలియో ప్రోగ్రామ్ను విజయవంతం చేయాలని ,అలాగే పిహెచ్సిలో మౌలిక వసతులపై తెలుసుకున్నారు.వ్యాక్సిన్ క్యారియర్స్ ఐస్ బాక్సులు సరిపడా ఉండేలా చూసుకోవాలన్నారు,వ్యాక్సిన్ నిలువ చేసే ఫ్రీజర్స్ పనిచేస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు అలాగే ఇన్వర్టర్లు పనిచేస్తున్నాయా వాటిని సరిగా చూసుకోవాలని కోరినారు. అలాగే సిబ్బంది తక్కువ ఉన్నచో లయన్ డిపార్ట్మెంట్స్ తో అడ్జస్ట్మెంట్ చేసుకోవాలని కోరినారు పి ఎస్ సి పరిధిలో ఉన్న 13 బూతులలో సిబ్బంది ఉండేలా పిల్లలందరికీ వ్యాక్సిన్ వేసేలా చూడాలని కోరినారు ఇంకా ఏమైనా తక్కువ ఉన్నచో జిల్లాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని కోరినారు.ఈ కార్యక్రమంలో కొరవి మరియు బలపాల వైద్యాధికారులు డాక్టర్ మౌనిక డాక్టర్ కర్ణాకర్ హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ స్వామి హెల్త్ అసిస్టెంట్ అనిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.





# బిఎల్ఓలకు అవగాహన కార్యక్రమం -తహసీల్దార్ నాగరాజు






**బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 18.**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ స్థాయి ఏజెంట్ బిఎల్వోలకు,బీఎన్ఏ శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని బయ్యారం మండల రైతు వేదికలో గురువారం నిర్వహించినట్లు తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూభారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు జూన్ 25 నుండి జులై 24 వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహిస్తున్నమన్నారు.బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారంను పంపిణీ చేస్తారు.ఓటర్లకు సంబంధించిన వివరాలను నింపుటకు సహాయం చేసి ఎన్యూమరేషన్ ఫారంను తీసుకోవాలన్నారు.ఫారంలో మీ పూర్వ ఫోటో,ప్రస్తుత ఫోటో జతచేసి పుట్టినతేది,ఫోన్ నంబరు,మీ తల్లిదండ్రుల,మీ భాగస్వామి యొక్క వివరాలను తెలపలన్నారు.ఓటర్ల జాబితాలో మీ వివరాలను అప్డేట్ చేసుకోని పటిష్టమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని ఓటర్లను తహసీల్దార్ కోరారు.సిబ్బందికి ఎలక్షన్ కమిషన్ సప్లై చేసిన బిఎల్ఓ కిట్స్, వాల్ పోస్టర్లు,పాంప్లెట్స్,ఫ్లెక్సీలు తదితర సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనిస్ రాందాస్,నాగుల మీరా,ఆర్ఐలు,సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## సాదుల శ్రీనివాస్ బి అజయ్ సారథి రెడ్డి గౌని ఐలయ్య డిమాండ్ .

## కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు .



**మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ).**

మహబూబాబాద్ లో గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతలు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వామపక్షాల నేతలు సాదుల శ్రీనివాస్ బి అజయ్ సారథి రెడ్డి గౌని ఐలయ్య లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కేసులు నల్ల చట్టాల కేసుల లో వాపక్షాలనేతలు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసిఆర్ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది ఉద్యమకారులు ముఖ్యంగా సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వామపక్ష పార్టీల నేతలపై అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధానికి గురి చేశారన్నారు అయినా కూడా బెదరకుండా రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ పై తిరుగుబాటు చేశారని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తే అక్రమ కేసులు పెట్టి జైలకు పంపాడు అన్నారు మోడీ తీసుకువచ్చిన నల్ల చట్టాలు రద్దు చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తే కేసులు పెట్టారన్నారు ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేసే వరకు పోరాటం ఆగదు అన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు .కోర్టుకు హాజరైన వారిలో వామపక్ష పార్టీల నేతలు పెరుగు కుమార్ రట?శ పల్లి నవీన్, గుణగంటి రాజన్న వీరయ్య ఆకుల రాజు చొప్పరి శేఖర్ మంద శంకర్ ఎర్రోజు పద్మ సమ్మెట రాజమౌళి బాబు ఎండి అలీమా తండా మాధవి తండ వినోద రావుల రాజు కాజా మియా షంషీర్ శ్రీలత రాములు ఐలయ్య రమేష్ బాబు వెంకన్న శ్రీనివాస్ లు కోర్టుకు హాజరైనారు.

# యువకుడి ప్రాణరక్షణకు హెల్పింగ్ హ్యాండ్స్ ఆపన్నహస్తం





**మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ).**

మహబూబాబాద్ మండలంలోని అమనగల్ బలరాం తండా గ్రామానికి చెందిన యువకులు ఏర్పాటుచేసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ ఒక నిండు జీవితాన్ని కాపాడిన సంఘటన చోటుచేసుకుంది, అమనగల్ గ్రామానికి చెందిన గౌసుద్దీన్ కూరగాయలు అమ్ముకుని జీవించే నిరుపేద కుటుంబం ఆదివారం తమ స్వయం ఉపాధి ఐన కూరగాయలు అమ్ముకునే వ్యాపారం చేస్తున్న క్రమంలో గౌసుద్దీన్ కుమారుడు ఖాజా(17)పాముకాటుకు గురై ప్రాణాపాయ పరిస్థితిలో మహబూబాబాద్ ఏరియా అస్పత్రికి తీసుకెళ్లగా తమ వల్ల కాదని వరంగల్ ప్రయివేటు అస్పత్రికి రిఫర్ చేయగా నిరుపేద కుటుంబం దిక్కుతోచని పరిస్థితి వెంటనే హెల్పింగ్ హ్యాండ్స్ కు సమాచారం ఇచ్చిన ఖాజా ఇద్దరు చెల్లెలు వెంటనే స్పందించిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు దాతల ద్వారా తమ వద్ద ఉన్న కొంత సొమ్ము చేర్చి అరవై వేయిలు సేకరించి ఆ పాము కాటుకు గురైన యువకుడికి సహాయం చేయడం ఆ యువకుడు ప్రాణాలతో బయటపడటం తమకు ఏంతో సంతోషాన్ని కలిగించిందని,సామాజిక భాద్యతగా ప్రతీ గ్రామంలో ఉన్న యువకులు సైతం ఇలాగే తమ కు చేతనైనా సహాయం టమ చుట్టూఉన్న వాళ్లకు చేయాలి అని ఆ సహాయం జీవితంలో ఎదో ఒకరోజు మన కుటుంబానికి మళ్ళీ తిరిగి మనకు ఎదో ఒక విధంగా వస్తుందని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు గర్వంగా చెబుతున్నారు.ప్రతీ గ్రామంలో యువకులు తమకున్న పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరికీ సహాయ సహకారంఅందించాలనే గొప్ప మాటను తలకెత్తుకున్న ఈ యువకులకు గ్రామం అంతా జైకొట్టిన సంఘటనమహబూబాబాద్ లో చోటుచేసుకుంది.

ప్రజా ప్రతిభ తెలంగాణ జిల్లాలు telanganaDistricts

Praja Pratibha Telugu Daily

www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com

శుక్రవారం
జూన్ 19, 2026

## విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో పాటు

### మనో వికాసం సాధించాలి





నెల్లికుదురు/మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, ఆదేశాల ప్రకారం మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న నెల్లికుదురు మండలంలోని వసతి గృహాలను తనిఖీ చేసి వంట గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలలో టాలెంట్ పరీక్షలు, పేరెంట్, ఉపాధ్యాయుల సమావేశాలు, నైపుణ్యత విద్యార్థుల్లో పెంపొందించే దిశగా ప్రోగ్రాములు, బడిబాట ప్రోగ్రామ్స్, విద్యార్థినీ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, అరికట్టే చర్యలు,అందరికీ విద్య, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు, వాటి నివారణ,రోడ్డు భద్రత ఎరైవ్ ఎలైవ్ -- వినూత్నకార్యక్రమాలు,సీజనల్ వ్యాదులు, డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్య తదితర అంటు వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలు అంశాలపై మండల స్థాయిలో సంయుక్త సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అలాగే, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. కుమార్, వైద్య ఆరోగ్య అధికారి డా. రమ్య, అన్ని శాఖల అధికారులు, సమస్త పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు





మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ).

స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గురువారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల గార్ల మండలంలోని బుద్దారం తండా మర్రిగూడెం శేరిపురం, పినిరెడ్డిగూడెం గ్రామాలలోమహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ మహబూబాబాద్ వ వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.ఈదాడుల్లో (09) గురు ముద్దాయిలపై కేసు నమోదు చేసి, (30) లీటర్ల నాటుసారా వ (30) కిలోల బెల్లం స్వాధీనం చేసుకొని (1000) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.తర్వాత ముద్దాయిలను తాహసిల్దార్ గార్ల ముందు బైండోవర్ చేశారు.ముద్దాయిలవివరాలు: భూక్య చందు బుద్దారం భూక్యా లక్ష్మి బుద్దారం గుగులోతు కుమారి బుద్దారం వంకుదోత్ బుజ్జి బుద్దారం గుగులోతు సరోజ బుద్దారం గుగులోతు కమిలి బుద్దారం బానోత్ సల్లి శేరిపురంమాలోత్ రాందాస్ మర్రిగూడెం భూక్యా చిన్ని పినిరెడ్డిగూడెం.ఈ దాడు లలో ఎక్సైజ్ సీఐ లు జి. చిరంజీవి సిహెచ్. నాగేశ్వరరావు జి. చంద్రశేఖర్ ఎక్సైజ్ ఎస్సై లు ఆర్. కీర్తి ఎన్. ధనలక్ష్మి ( ట్రైని ఎస్సై) కానిస్టేబుల్ లు నరేష్ నరేష్, రియాజ్, గోపి వ బలరాం మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మ మాట - అంగన్వాడి బాట

### సామూహిక అక్షరాభ్యాసం, యూనిఫాం పంపిణీ

నడిగూడెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):



మండల పరిధిలోని బృందావనపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-1లో "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు యూనిఫాంలను పంపిణీ చేశారు.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కంభంపాటి సరిత ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, విద్యాభ్యాసంలో తొలి అడుగు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. పద్మావతి, ఉపాధ్యాయుడు ఎం. సురేష్, అంగన్వాడి టీచర్ కె. విజయ కుమారి, చిన్నారుల తల్లులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేయడంతో పాటు విద్య పట్ల ఆసక్తి పెంపొందించేలా అవగాహన కల్పించారు.

# లీగల్ సెల్ ఆధ్వర్యంలో మేధావుల సదస్సు

### ప్రభాకర్ రెడ్డి లీగల్ సెల్ కన్వీనర్

### 12 ఏళ్ల సుశాసన్, వికాస్, జన కళ్యాణ్ పాలనతో దేశం ప్రగతి పథంలో"

### బంగారు శృతి ,

### పూర్వ బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ).







మానుకోట పట్టణ కేంద్రంలోని ఎస్ వి ఎం కన్వెన్షన్ హాల్ లో గురువారం లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేధావుల సదస్సుకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బంగారు శృతి మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో సుశాసన్, వికాస్ మరియు జన కళ్యాణ్ అనే మూడు మూల స్తంభాలతో దేశాన్ని పాలించిందని తెలిపారు. సుశాసన్ లో భాగంగా అవినీతి రహిత, పారదర్శక పాలన అందించిందని, వికాస్ లో భాగంగా జాతీయ రహదారులు, రైల్వే ఆధునీకరణ, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి బృహత్తర కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని వివరించారు. జన కళ్యాణ్ కార్యక్రమాల్లో భాగంగా పీఎం ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది మంది పేదలకు లబ్ధి చేకూర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ చీకటి మహేష్ గౌడ్, గడ్డం అశోక్ కుమార్, గూగులోత్ మదన్ నాయక్, చిల్పూరి వెంకన్న, సింగారపు సతీష్, ఓర్సు పద్మావతి, రేష్మ, సరోజ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు. యువమోర్చా నాయకులు దిద్ది మహేష్, ప్రేమ్ రాయుడు, రమేష్, పవన్ కళ్యాణ్, ప్రభాకర్ రెడ్డి, భరత్, శ్యామ్ తో పాటు పెద్ద సంఖ్యలో లాయర్లు, మేధావులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేశారు. కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రజా సంక్షేమ పథకాలను మేధావుల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## ప్రభుత్వ పథకాల లక్ష్యాలను

# అర్హులైన లబ్ధిదారులకు అందించాలి

### భూభారతి, సాదా బైనామా దరఖాస్తులు,భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.

### సీసీఎల్ఏ, ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవెన్యూ కమిషనర్ లోకేష్ కుమార్.

### నక్ష సర్వే, ల్యాండ్ అంశాలు సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి.

### కమిషనర్ ల్యాండ్ సర్వే, సెటిల్మెంట్స్, ల్యాండ్ రికార్డ్స్ రాజీవ్ గాంధీ హనుమంతు.

మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లా లో గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వే కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, రెవెన్యూ, ల్యాండ్ సర్వే, భూభారతి, సంబంధిత అధికారులతో కలిసి కేసముద్రం మండలం,నారాయణపురం గ్రామ భూ సమస్య, జిల్లాలోని సాదా బైనామా, భూభారతి దరఖాస్తులు, రెవెన్యూ సదస్సులు, నక్ష సర్వే తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా లోకేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న భూభారతి, సాదా బైనామా చట్టాలు అర్హులైన నిజమైన రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వే నిర్వహించి అమలుపరుస్తుందని, అందుకోసం రెవెన్యూ, ల్యాండ్ సర్వే సంబంధిత అన్ని విభాగాల అధికారులు అంకితభావంతో పనిచేయాలని తద్వారా రైతులకు, ప్రజలకు ఉన్న భూ సమస్యలను పరిష్కార మార్గం చూపెడతాయని తెలిపారు,కేసముద్రం మండలం,నారాయణపురం తదితర గ్రామాల భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ప్రత్యేక విభాగం క్షేత్రస్థాయిలో పనిచేయడం జరుగుతుందని,అటవీ, రెవెన్యూ, ల్యాండ్ సర్వే శాఖల సర్వేల ద్వారా రైతులకు సమాచారం అందించి త్వరితగతిన పరిష్కారం చేయడం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు, గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూభారతి, సాదా బైనామాలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని అందుకోసం ప్రత్యేకంగా గ్రామ పరిపాలన అధికారిలను నియమించాలని,ఖచ్చితమైన సమాచారం ద్వారా సమాచారం సేకరించాలని తెలిపారు, ల్యాండ్ సర్వే సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ దేశ,రాష్ట్రవ్యాప్తంగా అర్బన్ డెవలప్మెంట్ ప్రాంతాల అభివృద్ధి లో భాగంగా నిర్వహిస్తున్న నక్ష సర్వే, ల్యాండ్ సర్వే లకు సంబంధించి మున్సిపల్ సంబంధిత అధికారులతో కలిసి నియమించబడిన సర్వేయర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించి ఆన్లైన్ ద్వారా నమోదు నమోదు చేసి సూచించిన సమయం లోగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రత్యేకించి నారాయణపురం విషయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలో ఒక విభాగాన్ని నియమించి సర్వే పరిశీలన తదితర అంశాలను సేకరించి సాధ్యమైనంత త్వరగా భూ సమస్యను పరిష్కారం చేసి అర్హులైన వారిని గుర్తిస్తామని తెలియజేశారు,రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను సేకరిగేషన్ చేసి మండలాల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు,నక్ష సర్వే ప్రాజెక్టు ద్వారా నిర్వహిస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి ఎలాంటి జాప్యం లేకుండా గడువులోగా పూర్తి చేయడం జరుగుతుందని కమిషనర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, లకు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, సర్వే ల్యాండ్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న, డిప్యూటీ డైరెక్టర్ సమీరా బేగం, అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాసులు, మహబూబాబాద్ ఆర్డీఓ, రాజేశ్వర్, కేసముద్రం తహసిల్దార్ వివేక్,సంబంధిత విభాగాల పర్యవేక్షకులు మదన్ గోపాల్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం

### అఖిలభారత రైతు కూలీ సంఘం(ఎఐకెఎంఎస్).

### రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు.

మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ మండలంతహసిల్దార్ బంజర గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఎఐకెఎంఎస్) మండల 6వ మహాసభ నున్న ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈమహాసభలోఅఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని, దేశాన్ని రక్షించుకోవాలని రైతాంగానికి పిలుపునిచ్చారు.వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు.వ్యవసాయ రంగంలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు , నకిలీ పురుగుమందులు వచ్చి రైతాంగాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయన్నారు.రైతాంగం అప్పుల ఊబిలోకి పోయి, దిగుబడి రాక, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేక రకాల సమస్యలతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సినప్రభుత్వాలు, పాలకులు అనేక ఉచిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత హామీలు తుంగలో తొక్కుతున్నారన్నారు.వెంటనే రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే పంపిణీ చేయాలన్నారు. ఎన్నికల నాడు చేసిన వాగ్దానాలలో భాగంగా ఎకరానికి రూ.15000 రైతు భరోసాను అందించాలన్నారు.రెండు లక్షల రుణమాఫీని రైతులందరికీ చేయాలన్నారు. కొత్త రుణాలు అందించాలన్నారు.మధ్యదళారుల దోపిడీని అరికట్టి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందించాలన్నారు.రైతాంగ సమస్యల పైన అఖిల భారత రైతు కూలీ సంఘం రైతులను, వ్యవసాయ కూలీలను కలుపుకొని రైతాంగ ఉద్యమాలను నిర్మిస్తుందన్నారు.భూమిలేని పేదలందరకు భూమి పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ కూలీలకు నెలకు 3000 భృతి ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తేదీన కొత్తగూడ మండల కేంద్రంలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా చింతల సత్యం ఉపాధ్యక్షుడిగా గుండు నాగన్న కార్యదర్శిగా కర్లం చిలుకా రెడ్డి సహాయ కార్యదర్శిగా తాళ్లూరి వెంకటేశ్వర్లు కోశాధికారిగా చాతరాజుపల్లి మల్లయ్య మండల కమిటీ సభ్యులుగా చింతల వాసయ్య చిక్క పూర్ణయ్య నున్న ఉపేందర్ లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామల పాపయ్య అరుణోదయ సంస్కృతిక సమైక్య జిల్లా నాయకులు నాగవండి భాస్కర్ లు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో చిక్క కృష్ణయ్య గుండు నాగయ్య హనుమయ్య తదితరులతో పాటు 50 మంది సంఘం సభ్యులు పాల్గొన్నారు .



# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం

### 43.లక్షల 51వేల మొక్కల జిల్లా లక్ష్యం చేరుటకు పక్కా ప్రణాళిక.

### వన మహోత్సవం భాగంగా మొక్క నాటి నీరుపోసిన ,

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్,

### డిఎఫ్ఓ విశాల్ బత్తుల.





మహబూబాబాద్ జూన్ 18( ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గురువారం జామండ్లపల్లి లో వన మహోత్సవం ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, లు మొక్కలు నాటి నీరు పోశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన మొక్కల లక్ష్యాలను చేరుకోవాలని పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, జిల్లాలో శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాలు వ్యవసాయ 1లక్ష, 60 వేల మొక్కలు, బీసీ వెల్ఫేర్ 5వేలు,పంచాయతీరాజ్ 30 వేలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 31 లక్ష 40 వేలు , ఎక్సైజ్ 60 వేలు, ఫారెస్ట్ 4. లక్షల 50 వేలు, మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ 5 వేలు,హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ 1 లక్ష 30 వేలు, పరిశ్రమల శాఖ 7 వేలు, ఇంటర్ కాలేజ్ ఎడ్యుకేషన్ 3 వేలు, ఇరిగేషన్ 11 వేలు, మైనారిటీ వెల్ఫేర్ 5 వేలు, మున్సిపల్ అథారిటీస్ 2. లక్షల 50 వేలు, పోలీస్ 60 వేలు, రోడ్లు భవనాల శాఖ 10 వేలు, పాఠశాల విద్యాశాఖ 15 వేలు, గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ 10 వేలు, లిమొత్తం 43 లక్షల 51 వేల మొక్కల లక్ష్యం పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు,నాటిన మొక్కల పెంపకం సంరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ట్రీ గార్డ్, రక్షణ ఏర్పాట్లు చేయాలని, సమయానికి నీరు అందించాలని,ఎవెన్యూ ప్లాంటేషన్, మంకీ ఫుడ్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి పండ్ల మొక్కలను నాటాలని, ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో డిమాండ్లకుఅనుగుణంగా మొక్కలను పెంపకం చేపట్టి వెంటనే అందించాలని సూచించారు.ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా హార్టికల్చర్ అధికారి జినుగు మరియాన్న, ఫారెస్ట్ రేంజర్ అధికారి సురేష్, స్థానిక కౌన్సిలర్లు రజిత, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ (బాలుర) జూనియర్ కళాశాలను సందర్శించిన

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ లో గురువారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రభుత్వ (బాలుర) జూనియర్ కళాశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అడ్మిషన్లు మరియు విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు.శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.కళాశాలలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.వర్షాలు కురిసిన సందర్భంలో కళాశాల ఆవరణలో నీరు చేరుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లగా వెంటనే స్పందించి నీరు చేరుతున్న ప్రదేశంలో సంపు ఏర్పాటు చేసి మోటార్ ద్వారా ఆ నీటిని బయటికి పంపించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా విద్యార్థులకు మంచినీటి సమస్యని గురించి వారి దృష్టికి తీసుకెళ్లగా ఆర్వో ప్లాంట్ ను వెంటనే బాగు చేయాలని సంబంధిత అధికారులతొ అన్నారు. నాబార్డు నిధులతో త్వరలో ఎడ్యుకేషన్ హబ్ మంజూరు కాబోతుందని అంతవరకు ప్రస్తుతం ఉన్న గదులలో తరగతులు నిర్వహించాలని అన్నారు. అదే విధంగా వనమహోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి మదార్ గౌడ్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డీపీ గణేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అరుణ్ కుమార్, డి.ఇ, కళాశాల అకడమిక్ ఆఫీసర్ నయీమ్ పాష, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి సురేందర్,అధ్యాపకులు షాహిద్, నాగిరెడ్డి, అప్పారావు, సుశీల, శివ, అయేషా, సారయ్య, బాలరాజు, రాజశేఖర్, లైబ్రేరియన్ హాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం

# సీఈఓలకు యూరియా పంపిన పై వర్క్ షాప్

### యూరియా యాప్ గురించి అవగాహన కల్పించాలి.

### యాప్ లో టెక్నికల్ సమస్యలు లేకుండా ఉండాలి.

### యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలి.

### జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) డి పురుషోత్తం.



మహబూబాబాద్ జూన్ 18 ( ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లాలో గురువారం కలెక్టర్ కార్యాలయం లోనీ ఐడిఓసి హాలు లో జిల్లా అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) డి.పురుషోత్తం గారు జిల్లా లోని వ్యవసాయ అధికారులకు మరియు ప్రాథమిక సహకార సంఘం సీఈఓ లకు యూరియా పంపిణీ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పురుషోత్తం గారు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు యూరియా అవసరం ఎంత ఉంటుందో గ్రామాల వారీగా,నెల వారిగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని,రైతులకు యూరియా యాప్ గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.ఈపాస్ మిషన్ మరియు యాప్ టెక్నికల్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,గ్రామాలలోని నిగ్రహణ సమితిలను నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో వ్యవసాయ అధికారులు ఎలినో ప్రభావం గురించి రైతులకు అవగాహన కల్పించి తక్కువ రోజుల పంటలను,పెసర,మినుము, కంది లాంటి అపరాల సాగుకు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ విజయచంద్ర మాట్లాడుతూ ఏఈఓ లు పంటల నమోదు క్షుణ్ణంగా చేయాలని, ప్రకృతి వ్యవసాయంపై రైతులను ప్రోత్సహించాలని, పంటల మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జిల్లా శాఖ అధికారి విజయ కుమారి మాట్లాడుతూ సీఈఓ లు యూరియా సరఫరా లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు, మరిపెడ ఏడిఏ శ్రీదేవి అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లు, పిపిసిఎస్ సీఈఓ లు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలపై పాటల సిడిని ఆవిష్కరించిన

### ట్రైబల్ వెల్ఫేర్ డిడి గుగులోత్ దేశీ రామ్ నాయక్.



మహబూబాబాద్ జూన్ 18 ( ప్రజా ప్రతిభ).


గిరిజన సంక్షేమ వసతి గృహాలు పాఠశాలల నిర్వహణపై రూపొందించిన పాటల సిడిని ఆవిష్కరించిన ,ట్రైబల్ వెల్ఫేర్ డిడి గుగులోతు దేశీ రామ్ నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న డైట్ మెనూ పాఠశాలల అభివృద్ధి కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రత్యేక చొరవతో ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలను అందించడం జరుగుతుందని అన్నారు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలలో ప్రవేశాలు పెంచడం కోసం కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ పేనుక ప్రభాకర్ , రేగ పాపయ్య, గట్టి శ్రీనివాస్, వై. వెంకన్న, తదితరులు స్వయంగా రచించి పాడి వివరించడం జరిగిందన్నారు,కావున జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు తమ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే విద్యా సంస్థలలో చేరి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దేశీ రామ్ నాయక్ అన్నారు.ఈ పాటల సిడి ఆవిష్కరణలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నీట్-2026 పరీక్ష

# నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్





మహబూబాబాద్ జూన్ 18 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లాలో నీట్-2026 పరీక్ష పున:నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలిసి నీట్ పరీక్షల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీక్ కారణంగా ప్రభుత్వం ఈనెల 21వ తేదీన నీట్ పరీక్షను తిరిగి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 497 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని,పరీక్ష నిర్వహణ కొరకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాలికలు, తెలంగాణ మోడల్ స్కూల్ అనంతరం రోడ్డు మహబూబాబాద్ రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రశ్నాపత్రాలకు తరలింపు, భద్రపరచడం అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నీట్ పరీక్షను సురక్షితమైన, భద్రత చర్యల మధ్య పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కిట్లు, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియామకం అంశాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పరీక్ష కేంద్రం లోనికి మొబైల్, డిజిటల్ పరికరాలు ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించ కూడదని, పరీక్ష జరుగు సమయంలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్.టి.సి.ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలకు పరీక్ష సమయంలో బస్సులు నడిపించాలని, పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరీక్షల నోడల్ అధికారి ముఖేష్, చీఫ్ సూపర్డెంట్లు విజయ కుమారి, ఉపేందర్, సెక్షన్ సూపర్డెంట్ రాజేష్, అన్ని విభాగాల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నాయకుల

# ముందస్తు అరెస్టులు ఖండనీయం

### మేకల వీరబాబు



నడిగూడెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):

విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి బయలుదేరిన బి.ఆర్.ఎస్ నాయకులపై చేపట్టిన ముందస్తు అరెస్టులను మండల విద్యార్థి విభాగ నాయకుడు మేకల వీరబాబు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బి.ఆర్.ఎస్ విద్యార్థి విభాగ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.బి.ఆర్.ఎస్ నాయకులకు అరెస్టులు కొత్తేమీ కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని వీరబాబు పేర్కొన్నారు.ముందస్తు అరెస్టులకు గురైన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శీను, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే జలీల్, ఎండి రఫీ, నాయకులు శ్రీరాముల శేషు, బడుగుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగుల పంపిణీ



నడిగూడెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):

మండలంలోని రామాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాజా ఉపేందర్‌రావు, ఫౌండేషన్ ప్రతినిధి వెలిగేటి సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి నోటు పుస్తకాలు, బ్యాగులు అందించిన ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యుల సేవాభావాన్ని అభినందించారు.ముఖ్యంగా ఫౌండేషన్ సభ్యుడు కరుణాకర్‌తో పాటు ఇతర సభ్యులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్‌కు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

# ఫ్యామిలీ పెన్షనర్ పాల్వాయి మల్లమ్మకు జన్మదినోత్సవ సత్కారం



**నడిగూడెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ఫ్యామిలీ పెన్షనర్, సంఘం సీనియర్ సభ్యురాలు పాల్వాయి మల్లమ్మ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సత్కరించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాల్వాయి మల్లమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు ఎం.డి. ఖలీల్ అహ్మద్, కార్యదర్శి ఎల్. బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎం.డి. ఇబ్రహీం, ఆర్గనైజింగ్ కార్యదర్శి దున్న అంజయ్య, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బి.ఎల్.ఓలకు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక శిక్షణ

## ఓటర్ల జాబితా సర్వేలో బి.ఎల్.ఓల పాత్ర కీలకం : తహశీల్దార్ లావూరి మంగ





**నడిగూడెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):**
మండల కేంద్రంలోగల రైతు వేదిక భవనంలో బూత్ లెవల్ అధికారులకు (బి.ఎల్.ఓలు) ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై శిక్షణ కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. మండల తహశీల్దార్ లావూరి మంగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా సర్వే, సవరణల ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మంగ మాట్లాడుతూ, ప్రతి బి.ఎల్.ఓ క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా రూపకల్పన, సవరణలు మరియు ఎన్నికల నిర్వహణలో బి.ఎల్.ఓల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పని చేయాలని ఆదేశించారు. అధునాతన సాంకేతికత, తాజా ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించిన ఆమె, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శిక్షణలో ఫారాల పరిశీలన, క్షేత్రస్థాయి సమాచార సేకరణ, సాంకేతిక అంశాలపై శిక్షకులు వివరించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, వివిధ గ్రామాల బి.ఎల్.ఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల ధరలు తగ్గించాలి



**చౌటుప్పల్, జూన్ 18 (ప్రజా ప్రతిభ)**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో భారీగా ఎరువుల ధరను తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. గురువారం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే సబ్సిడీలను కోత విధించి ఎరువుల ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా రైతులు సమీకృతులై ఎరువుల ధరలను తగ్గించే వరకు పోరాడాలని పద్మ పిలుపునిచ్చారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో రైతులు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక నాటిన పత్తి విత్తనం అని రైతులు దిగులు పడుతున్నారని తెలిపారు. వ్యవసాయ అధికారులు ఎక్కడ అక్కడ గ్రామస్థాయిలో ఎల్ నినో సమాధాన్ని రైతులకు విస్తృతంగా ప్రచార చేయడం ద్వారా చైతన్యవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# దుండిగల్‌లో మళ్ళీ పురుడు పోసుకున్న 'అవినీతి తిమింగలం'

- తన రాకతో ఊపిరి పీల్చుకుంటున్న అక్రమ నిర్మాణధారులు
- ఏసీబీ దాడుల తర్వాత విధుల నుండి తొలగించిన... మళ్ళీ అదే విభాగంలో చేరిన చైన్ మెన్ తిరుపతి
- అక్రమ నిర్మాణాలు, అక్రమార్జనకు కేరాఫ్ గా మారిన అవుట్సోర్సింగ్ ఉద్యోగి తీరు
- దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మ పరిధిలో అడ్డగోలుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు
- మళ్ళీ విధులకు నియమించుకున్న అధికారులపై తలెత్తున్న అనుమానాలు
- ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం, స్థానిక అధికారుల ప్రోత్సాహంతో చెలరేగుతున్న చైన్ మెన్
- బాధ్యతలు, విధులను విస్మరించిన వారినే నియమించడంతో అధికారుల అవినీతికి అద్దం పట్టినట్టేనా
- మున్సిపాలిటీ అయిన కార్పొరేషన్ అయిన అవినీతి ఆగేది లేదు






**కుత్బుల్లాపూర్, జూన్18 (ప్రజా ప్రతిభ):**
రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవ అనే సామెతను తలపించేలా మారింది దుండిగల్ సర్కిల్-59 పరిస్థితి. కానీ ఇక్కడ కాస్త భిన్నంగా ఓ సాధారణ ఉద్యోగి తలుచుకుంటే అక్రమాలకు కొదవ, అధికారులను ప్రలోభాలకు గురి చేయడమే తన విధి వృత్తి అనేలా మారడు ఓ కిందిస్థాయి ఉద్యోగి. పేరుకే అవుట్సోర్సింగ్ కానీ దుండిగల్ సర్కిల్ పరిధికి ఆయనే బాస్. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలు ఎదుర్కొని చాకచక్యంగా ఏసీబీ అధికారులనే మాయ చేసిన మాయగాడు తృటిలో తప్పించు కున్నాడు అనే గుసగుసలు కార్యాల యంలోని సిబ్బందే చర్చించుకున్నారు. అవినీతికి ఆరోపణల నేపథ్యంలో విధులు నుండి తొలగించిన తర్వాత కూడా మళ్ళీ అదేచోట అదే స్థానంలో యధావిధిగా విధిలో చేరడం పైగా తొలగించిన అధికారితోనే నియామకం చేయించుకున్నాడు అంటే మామూలు విషయం కాదు. అంత పలుకుబడి, ప్రభావం కలిగిన చైన్ మెన్ తిరుపతి విధుల్లో చేరడమే ఆలస్యం అన్నట్టు గండిమైసమ్మ పరిధిలోని అక్రమ నిర్మాణాలు ఊపిరి పీల్చుకోవడం, అక్రమ నిర్మాణధారులకు ప్రాణం తిరిగిరావడం, సీలింగ్ చేసిన నిర్మాణాలు సంకెళ్ళు తెంచుకోవడం, పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు మొదలు కావడం అంత తిరుపతి రాకతోనే అని సర్కిల్ పరిధిలో అవినీతి, అక్రమ నిర్మాణాలు మళ్ళీ పురుడు పోసుకుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చర్చ దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో పెద్ద దుమారంగా మారింది.

### - కొన్ని నెలల ముందు

మున్సిపాలిటీగా ఉన్న సమయంలో పట్టణ ప్రణాళిక విభాగానికి శాశ్వత అధికారులు లేకపోవడంతో చైన్ మెన్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది అనే చెప్పాలి. ఎంతలా అంటే అధికారులనే తప్పు దోవ పట్టించి ప్రలోభాలకు గురి చేసేవారనే, వారి కనుసన్నల్లో అప్పుడు జరిగిన అక్రమ నిర్మాణాలు మున్సిపాలిటీ పరిధి మొత్తం గల్లీ గల్లీలో దర్శనమిచ్చాయి. ఇలా ఉన్న చైన్ మెన్లలో ఎవరికి వారు వీలుపడినంత అక్రమాలు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాఫీగానే చేసుకొని పట్టణ ప్రణాళిక విభాగానికి, వ్యవస్థకే మచ్చ తెచ్చిన మహానుభావులు. అయినా సరే అవినీతికి రుచి మరిగిన అధికారులు కూడా కుక్క తోక వంకర అనే తీరుగా వ్యవహరించారని మళ్ళీ అక్రమ వసూళ్లదారుడికే వత్తాసు పలకడంతో కాసుల కక్కుర్తితో అధికారులు సైతం బాధ్యతలు విస్మరించారు అని దుండిగల్ సర్కిల్ పట్టణ ప్రణాళిక అధికారులను విమర్శిస్తున్న స్థానికులు.

### మళ్ళీ అదే విధుల్లోకి తీసుకోవడంపై తలెత్తున్న అనుమానాలు..

దుండిగల్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలో తిరుపతిని విధులకు పునర్నియామకం చేసిన అధికారుల తీరుపై అనేక అనుమానాలు నెలకొంటున్నాయి. విధుల నుండి ఎందుకు తొలగించినట్టు, మళ్ళీ ఎందుకు తిరిగి నియమించుకున్నారెనే అంశం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారుల చేతులకు మట్టి అంటుకోకుండా అలవోకగా చేతులు తడిపే ప్రతిభావంతుడు అనే తిరుపతిని విధుల్లోకి తీసుకున్నారు అనే వాదన మున్సిపల్ కార్యాలయంలో గట్టిగానే వినిపిస్తుంది. అయితే గత ఉప కమిషనర్ కు తిరుపతి ఉదంతం అంత తెలిసే విధుల నుండి తొలగించిన కొన్ని రోజులకే మళ్ళీ నియమించుకోవడం పలు సందేహాలు రేకెత్తించిన సదరు ఉప కమిషనర్ మరోచోటికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఉన్న ఉప కమిషనర్, పట్టణ ప్రణాళిక అధికారులు కొత్త వారు కావడం తనకు కలిసొచ్చే అంశంగా మారిందనే చర్చ స్థానికుల్లో నెలకొంది. అధికారులు ఎవరైనా ఎంతటి వారైనా... తానే రాజు తానే మంత్రిగా వ్యవహరించడం తిరుపతికి పరిపాటిగా మారింది. కార్పొరేషన్ గా మారిన కూడా ఇదే తరహాలో వ్యవహరించడం అధికారుల వైఫ్యలమా లేదా సహకారమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు కలుగజేసుకొని తిరుపతి పై అతనికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# యశోద డాక్టర్ల కోఆర్డినేషన్‌తోనే రోగి ప్రాణాలు కాపాడగలిగాం

. .యశోద మలక్పేట హాస్పిటల్ డాక్టర్ల మరో అరుదైన చికిత్స విజయవంతం
. అధునాతనమైన శస్త్ర చికిత్సలు అందించడమే యశోద హాస్పిటల్ ధ్యేయం
. పేషెంట్ నరసింహ ప్రాణాలు కాపాడటం సంతోషంగా ఉంది: డాక్టర్ల ఆనందం
..పేగు కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఎమర్జెన్సీ ట్రీట్మెంట్

**నల్గొండ ప్రతినిధి జూన్ 18 (ప్రజా ప్రతిభ)**
అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే డాక్టర్ను సంప్రదించి తగిన చికిత్స చేసుకుంటే ప్రాణాప్రయం నుండి బయట పడవచ్చు అని , యశోద మలక్పేట హాస్పిటల్ డాక్టర్లు వెంకటేష్ శ్రీపతి, ఐసీయు స్పెషలిస్ట్ కళాధన్, గుత్త శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండలోని శాలిని హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్గొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ఉయ్యాల నరసింహ అనే వ్యక్తికి గత పది రోజుల క్రితం కడుపులో నొప్పి రావడంతో, నల్గొండ ప్రాంతంలోని పలు హాస్పిటల్ తిరిగిన ఎటువంటి రిజల్ట్ రాకపోవడంతో, హైదరాబాదులోని మలక్పేట యశోద హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం రావడం జరిగిందని, పేషెంట్ ను,పరిశీలించిన డాక్టర్లు సమయస్ఫూర్తితో, నలుగురు డాక్టర్ల బృందంతో రోగికి అన్ని రకాల టెస్టులు నిర్వహించి, సమస్యను కనుక్కోవడం జరిగిందని, అత్యవసర పరిస్థితులలో కడుపులో పేగు వ్యాధి తీవ్రస్థాయిలో ఉండడంతో కిడ్నీ ఇన్ఫెక్షన్ దిశగా పేషంటు పరిస్థితి ఉండటంతో, అధ్యాధునిక శస్త్ర చికిత్సతో అతి తక్కువ ఖర్చులోనే పేషెంట్ కు ఆపరేషన్ చేసి, బ్రతికించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ల కోఆర్డినేషన్ తోనే మలక్పేట యశోద హాస్పిటల్ కు వచ్చిన పేషెంట్ల ప్రాణాలను నిలబెడుతూ, మంచి పేరు తెచ్చుకుంటున్నామని అన్నారు.లి పేషెంట్లో గుర్తించిన సమస్యలు లి లి సీకం భాగంలో పేగు చీలిక, సుమారు 150 మిల్లీలీటర్ల పుల్లతో కూడిన ఇన్ఫెక్షన్ ద్రవం, సీకప్ అసెంబ్డెంటిల్ కోలాస్ ట్రాన్స్ఫర్స్ పోలీస్ ప్రాంతాలలో బహుళ గాయాలు, చస్తల చికిత్స అనంతరం రోగికి ఐసీయూలో మల్టీ ప్లీనరీ క్రిటికల్ కేర్ బృందం పర్యవేక్షణలో చికిత్స నిర్వహణ, హిస్టపథాలజీ పరీక్షల్లో పలు అంశాలు, బయాప్సీ మరియు హిస్టోపథాలజీ పరీక్షలు తీవ్రమైన ట్రాన్స్ఫర్ సైక్రోసిస్ నేక్రో ఇంస్టాల్ మేటర్, పెరిటోనాటిస్, గుర్తించామని అన్నారు. చికిత్స అనంతరం రోగిలో ఇవన్నీ పూర్తిస్థాయిలో నియంత్రకు వచ్చాయని తద్వారా పేషంట్ ఆరోగ్యంగా మన ముందు ఉన్నారని తెలిపారు. మలక్పేట యశోద హాస్పిటల్ అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎటువంటి సమస్యలు వచ్చిన యశోద మలక్పేట హాస్పిటల్ తక్కువ ఖర్చుతోనే వైద్య సదుపాయం లభిస్తుందని తెలిపారు.




# చౌటుప్పల్‌లో గల మొండికుంట కాలువ ఆక్రమాలకు గురి అయిందని

## చౌటుప్పల్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థలం పరిశీలన చేసినారు

**చౌటుప్పల్ ,జూన్ 18 (ప్రజా ప్రతిభ)**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల చౌటుప్పల్ నుండి నాగారం (వలిగొండ) రోడ్డులోని సర్వేనెంబర్ 174, 175 ఢ 176 లో ప్రవహిస్తున్న మొండికుంట కాలువ ఆక్రమణ గురించి ఈరోజు చౌటుప్పల్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆక్రమణ జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది. తదుపరి ఈ ఆక్రమణ గురించి ఆర్డిఓ వారికి ఇచ్చిన వినతి పత్రంలో.... గత 2020 సంవత్సరంలో మొండికుంట కాలువ స్థలం ఆక్రమణ గురించి అప్పటి కమీషనర్ రామ్ దుర్గారెడ్డి వారు మరియు కలెక్టర్ వార్లకు విన్నపించగా వారు 35 మీటర్ల పొడవుతో కలవట్టు నిర్మాణం 100 ఫీట్ల వెడల్పుతో మొండికుంట కాలువ నిర్మాణం జరుగుతుంది. అని చెప్పి మొండికుంట కాల్వ స్థలం ను ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగింది. కానీ అదే చోట ఇప్పుడు మళ్ళీ కనీసం 20 మీటర్ల పొడవు కూడా లేకుండా కల్వర్టు ను ఉన్న నిర్మాణం చేయడం జరుగుతుంది. చౌటుప్పల్ పట్టణం 80% కు పైగా మురుకునీరు మరియు వర్షపు నీరు వలిగొండ రోడ్డులోని మొండికుంట కాల్వగుండా ప్రవహిస్తుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 200 మీటర్లతో కల్వర్టు పూర్వం యధాస్థితి ఉండేలా నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. 174, 175, ఢ ఏంట్రా 76 సర్వే నెంబర్ల భూమిలో పరిమితి ని పెంచి జరిగిన ఆక్రమ రిజిస్ట్రేషన్ లను రద్దు చేసి అక్కడ జరిగిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని అలాగే సర్వే నిర్వహించి సరిహద్దులు ను గుర్తించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడు, జిల్లా ఉపాధ్యక్షులు రామగొని శంకర్, పెద్ద కొండూరు మాజీ సర్పంచ్ కాంతి రమేష్ గౌడ్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వంగల రమాకాంత్ గౌడ్, ఓరగంటి భాను, బి జె వై ఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పబ్బతి శేఖర్, భారత రాజు ప్రవీణ్, పర్ని శ్రీనివాస్ రెడ్డి, కుంభం బాబు, బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఘడియ గౌరారం గ్రామంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం

## విద్యార్థులు విద్యలో రాణించాలని సర్పంచ్ హేమలత నరేందర్ రావు ఆకాంక్ష







**చింతపల్లి జూన్ 18:(ప్రజా ప్రతిభ )**

విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడం, విజ్ఞానాన్ని విస్తరించడం మరియు ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సహించడం లక్ష్యంగా ఘడియ గౌరారం గ్రామంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల ఉపయోగకరమైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు మాట్లాడుతూ, పుస్తకాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పుస్తకాల ద్వారా జ్ఞానం పెంపొందించుకోవడంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు అందించిన పుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ప్రతిభ కనబరచాలని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర విజ్ఞాన సంబంధిత పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలని, తద్వారా సమాజంలో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో విద్యా ప్రోత్సాహానికి చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. విద్యార్థులలో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# సుంకిశాల గోలిగూడెం పులిగిల్ల కాటేపల్లి మీదుగా భోనగిరి ఉప్పల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలి

## రాగిరి మల్లేష్ అరుణ



**వలిగొండ జూన్ 18 ప్రతినిధి ( ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం నుండి సుంకిశాల ,గోలిగూడెం, పులిగిల్ల, కాటేపల్లి మీదుగా భువనగిరి ఉప్పల్,వరకు బస్సు సౌకర్యం5 కల్పించాలని సుంకి శాలకు చెందిన రాగీరు అరుణ మల్లేష్ గౌడ్ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో కళాశాలలు ప్రారంభం కావడంతో వివిధ గ్రామాల నుండి వలిగొండ మండల కేంద్రానికి వెళ్లి చదువుకునే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి పాఠశాలలకు చేరుకోలేకపోతున్నారని అన్నారు. గతంలో వలిగొండ నుండి యాదగిరిగుట్ట కు వరకు నడిచే బస్సును పునరుద్ధరించాలని కోరారు. విశాలమైన బీటీ రోడ్డు ఉన్నప్పటికీ మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వెళ్లాలంటే బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థుల ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

# దాతల ప్రోత్సాహాన్ని అందుపుచ్చుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి: ఎంఈఓ రవి

## విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుంది: డాక్టర్ సుధీర్ కుమార్

**పెన్ పహాడ్, జూన్ 18(ప్రజా ప్రతిభ):**


దాతలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని, విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని మండల విద్యాధికారి నకిరేకంటి రవి, మన అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ సుధీర్ కుమార్ దాచేపల్లి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి, హెడ్మాస్టర్ నకిరేకంటి రవి అధ్యక్షతన నిర్వహించిన 2025- 26 విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతిభా పురస్కారాల దాత మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ మన అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ సుధీర్ కుమార్ దాచేపల్లి విద్యార్థులకు సుమారు 50వేల రూపాయల నగదు పురస్కారం తోపాటు మెమొంటోలను అందించారు. అంతకుముందు అధ్యక్ష ఉపన్యాసం చేసిన ఎంఈఓ మాట్లాడుతూ వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో సమాజ సేవలో, విద్యాసేవలో తనదైన ముద్రవేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న డాక్టర్ సుధీర్ కుమార్ దాతృత్వాన్ని అభినందించారు. విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకుని తర్వాతి తరానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ తన యొక్క బాల్య జీవితాన్ని, విద్యాభ్యాసమును, తల్లిదండ్రుల త్యాగాలను ఉపాధ్యాయుల కృషిని గుర్తు చేసుకున్నారు. పెన్ పహాడ్ పట్ల తనకున్న ప్రేమను, బాధ్యతను వివరించారు. సంస్కారం అనేది విద్యతోనే సాధ్యమవుతుందని, దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యతతో కూడిన జీవితాన్ని గడపాలని, స్వాతంత్ర పోరాట దేశభక్తులలో అగ్రగన్యుడు సుభాష్ చంద్రబోస్, రాజ్యాంగ రచయిత బాబాసాహెబ్ అంబేద్కర్, దేశ అత్యున్నత



శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ల జీవితాలను , వారు దేశానికి చేసిన సేవలను విద్యార్థులు పుణికి పుచ్చుకొని కష్టపడి ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తోటి వారికి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మన అమ్మ హాస్పిటల్ హుజూర్నగర్ బ్రాంచ్ మేనేజింగ్ డైరెక్టర్ దొంగరి సురేష్, నోడల్ ఆఫీసర్ ధరావత్ వస్త్రం నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకూరి అంజయ్య, ఎర్రం శెట్టి రవీందర్ బాబు, సంద్యాల వినోద్ కుమార్, శ్రీపాది ఉపేందర్, ఆనంద్ భాస్కర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

## ఎంఈఓ వనం సత్యనారాయణ



**నడిగూడెం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):**

మండలంలోని కేజీబీవీ నడిగూడెంలో ఇద్దరు ప్రధాన వంట మనుషులు, ఒక సహాయ వంట మనిషి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ వనం సత్యనారాయణ తెలిపారు. అలాగే కరివిరాల ఆదర్శ పాఠశాల (బాలికల హాస్టల్)లో ఒక ప్రధాన వంట మనిషి, ఒక మహిళా రాత్రి కాపలాదారు పోస్టులు కూడా ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టుల భర్తీ కోసం స్థానిక అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు నడిగూడెంలోని ఎంఈఓ కార్యాలయంలో సమర్పించవచ్చని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, సంబంధిత రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు. దరఖాస్తుతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను జత చేయాలని సూచించారు. అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వనం సత్యనారాయణ కోరారు.

# కష్టకాలంలో సహోద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన కార్యదర్శుల సంఘం





**చింతపల్లి జూన్ 18:(ప్రజా ప్రతిభ )**

చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శి ఎం. మల్లేపల్లి రాజు తమ్ముడు (కో-బ్రదర్) బి. శ్రీకాంత్ గారు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో, ఆయన దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మరియు జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు శ్రీ మురళి మోహన్ ఆధ్వర్యంలో, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మరియు కంప్యూటర్ ఆపరేటర్ల సహకారంతో రూ. 22,000లు సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మురళి మోహన్ మాట్లాడుతూ, కష్టకాలంలో సహోద్యోగుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మల్లేపల్లి రాజు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, శ్రీకాంత్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆర్థిక సహాయం కార్యక్రమానికి సహకరించిన చింతపల్లి మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం సహోద్యోగుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సహకారం

## నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

## ముఖ్య అతిథి అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్

**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, జూన్ 18 (ప్రజా ప్రతిభ)**



మేడ్చల్ నియోజకవర్గం గురువారం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మజీద్ పూర్ గ్రామంలో అబ్బాగౌని సంగీత -రవి గౌడ్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంత ఇళ్ల కలను నెరవేర్చుకుంటున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు సరసం వనజ అశోక్ రెడ్డి , వార్డు సామల జశ్వంత్ రెడ్డి గ,ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి , మాజీ సర్పంచ్ అబ్బాగౌని రాములు గౌడ్ ,ఏళ్ళ మల్లేష్ , మున్సిపల్ దీజ సెల్ అధ్యక్షులు గిర్మాపూర్ నర్సింగ రావు గౌడ్, 10వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బాగౌని సురేష్ గౌడ్,సీనియర్ నాయకులు అబ్బగౌని భాస్కర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్యామ్ గౌడ్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# మండలంలో గాలి వాన బీభత్సం

## నిలువ నీడ కోల్పోయిన నిరుపేద కుటుంబం





పెన్ పహాడ్, జూన్ 18(ప్రజా ప్రతిభ):

మండలంలో గురువారం గాలి వాన బీభత్సం సృష్టించింది. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఇండ్ల కప్పులు ఎగిరిపోగా వృక్షాలు నేలకూలడంతో విద్యుత్ అంతరాయం నెలకొన్నది. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామములో వీచిన భారీ ఈదురు గాలులకు, వర్షానికి ఒగ్గు రవి రమణ దంపతులు తన ముగ్గురు కుమార్తెలు అదే విధంగా తల్లిదండ్రులైన మిన్నయ్య ఎల్లమ్మ లతో నివాసం ఉంటున్న రేకుల ఇంటి పై కప్పు పూర్తిగా ఎగిరిపోయి సుమారు 30 మీటర్ల దూరంలో పడి పూర్తిగా ధ్వంసం అయిందని, పలు సామానులు ధ్వంసం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిరుపేదలమని ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా మండల కేంద్రం రెండో వార్డు మంగలి బజారులోనీ కోట మైసమ్మ గుడి పై చెట్టు కూలడంతో గుడి పూర్తిగా ధ్వంసం అయింది.

# ఘనంగా ప్రారంభమైన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ పూజలు



హోమము, పూజ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ధరావత్ కవిత రవిందర్ దంపతులు, స్థానిక ప్రజలు. ఇన్‌సెట్‌లో నాభిశిల ఊరేగింపు

పెన్ పహాడ్, జూన్ 18(ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండా గ్రామంలో సర్పంచ్ ధరావత్ కవిత రవీందర్ ఆధ్వర్యంలో గురువారం బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుండి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వేదమూర్తులైన ఇరువంటి వెంకటరమణ శాస్త్రి, వారి బృందం చే హోమములు, ప్రత్యేక పూజలు నిర్వహించగా సర్పంచ్ దంపతులు అదేవిధంగా పలువురు దంపతులు పాల్గొన్నారు. అనంతరం నాభి శిలలను డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలోనీ పురవీధులలో ఊరేగించారు. శనివారం బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు శివ నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్ నాయక్, గ్రామస్తులు కిషన్ నాయక్, బాలు నాయక్, భరత్ నాయక్, సైదా, ధరావత్ నాగేందర్, పీక్ల, సోమ్లా, హటియ సైదా, నాగులు, శ్రీను, వెంకన్న, నరేష్, పెద్ద ఎత్తున మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత

మేడ్చల్ ప్రతినిధి ఎర్ర శ్రీహరి, జూన్ 18 ?(ప్రజా ప్రతిభ)

టీ జీ ఎస్ పీ డీ సీ ఎల్, శామీర్ పేట్ సెక్షన్ పరిధిలో 11 కె.వి చెట్ల కొమ్మలు కత్తిరింపు మరియు నిర్వహణ పనుల నిమిత్తం, తేదీ 19.06.2026 శుక్రవారం నాడు ఈ క్రింది ప్రాంతాలలో సరఫరాకు అంతరాయం ప్రజలు 33/11 కె.వి దేవరాయంజల్ సబ్ స్టేషన్ నుండి 11 ఏవి పోతాయిపల్లి ఫీడర్ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఏ ఈ షామీర్పేట్ తెలిపారు,

సరఫరా ప్రభావిత ప్రాంతాలు లిదేవరాయంజల్ విల్లేజ్ మరియు పోతాయిపల్లి విల్లేజ్.లిగ్రామాల్లో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు దీనికి గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు దాత నాగిరెడ్డి వెంకటరెడ్డి నోటు పుస్తకాలు పంపిణీ

## ముఖ్యఅతిథి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, జూన్ 18 ( ప్రజాపతి)



గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్,శామీర్‌పేట్ డివిజన్‌లో ఉన్న దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత నాగిరెడ్డి వెంకట రంగారెడ్డి విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్ ,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ దాతకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పాఠశాలప్రధానోపాధ్యాయులు బాలేష్ ,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ దాత నాగిరెడ్డి వెంకట రంగారెడ్డి సేవలను ప్రశంసించారు.గత 15 సంవత్సరాలుగా నిరంతరాయంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందిస్తూ విద్యాభివృద్ధికి సహకరిస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సమాజంలో విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థులు కష్టపడి చదువుకుని దాతలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు సాగి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అవని శ్రీ ప్రైవేట్ లిమిటెడ్ ఈ-బైక్స్ ఘనంగా ప్రారంభోత్సవం





ఉప్పల్, జూన్ 18(ప్రజా ప్రతిభ )

ఉప్పల్ చెంగిచెర్ల రోడ్డులోని వరంగల్ హైవేపై తులిప్స్ గ్రాండ్ ఎదురుగా అవని శ్రీ ప్రైవేట్ లిమిటెడ్ ఈ-బైక్స్ సంస్థ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో "బిగ్గెస్ట్ బిజినెస్ ఆపర్చునిటీ మీట్" నిర్వహించి వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కోటిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెరుగుతున్న విద్యుత్ వాహనాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన ఈ-బైక్స్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.వ్యాపార భాగస్వాములు, డీలర్లు, యువ పారిశ్రామికవేత్తలకు ఈ రంగంలో ఉన్న అవకాశాలను వివరించి, సంస్థతో కలిసి అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు నూతన షోరూమ్‌ను ప్రారంభించి, ఈ-బైక్స్ నమూనాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అన్నవరపు శ్రీనివాస్, కృష్ణమూర్తి, మద్దెల పాల్, మధుసూదన్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బిజెపి వైస్ ప్రెసిడెంట్ రామోజీరావు, వెంకటేష్ గుప్తా, వ్యాపార వేత్తలు, డీలర్లు, స్థానిక ప్రజలు, సంస్థ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు పంచుకున్నారు. అనంతరం అతిథులకు భోజన విందు ఏర్పాటు చేశారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుంజలో ఉంచాలన్నదే లక్ష్యం సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య

(షాబాద్ జూన్ 18 ప్రజా ప్రతిభ )



సంకేపల్లిగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచాలన్నదే తమ లక్ష్యమని ఆ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య పేర్కొన్నారు. గురువారం సంకేపల్లిగూడ లో జరుగుతున్న అండర్ డ్రైనేజీ మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామంలో త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టనున్నామని అన్నారు. సమస్యలను దశల వారీగా పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె సూచించారు. పూర్వ ప్రాథమిక విద్య ఆంగ్ల మాధ్యమంలో బోధన కొనసాగుతోందని, గ్రామస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, ప్రధానోపాధ్యాయులు ఎం.ఎల్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఫయాజ్, వార్డు సభ్యులు సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, అంగన్ వాడీ టీచర్ పద్మావతి, లక్ష్మి, జీవైక సభ్యులు అంజిరెడ్డి, వాజిద్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సేన చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు అప్పారెడ్డిగూడ మాజీ సర్పంచ్

## పూజిత శ్రీనివాస్ గౌడ్ కుమార్తె శుభకార్యానికి హాజరైన బీసీ సేన నాయకులు జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ

(షాబాద్ జూన్ 18 ప్రజా ప్రతిభ )





అప్పారెడ్డిగూడ మాజీ సర్పంచ్, బీసీ సేన చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు పూజిత శ్రీనివాస్ గౌడ్ కుమార్తె శుభకార్యానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గిరిబాబు, షాబాద్ మండల అధ్యక్షులు దామర్లపల్లి చారి, మేడిపల్లి వెంకట్ రెడ్డి, మోముల వెంకట్ రెడ్డి, మహేందర్, ప్రభాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చిన్నారికి ఉజ్వల భవిష్యత్తు కలగాలని, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది.

## కార్పొరేషన్ చైర్మన్ పదవి కోసం ఏఐసీసీ

# ఎస్సీ విభాగం చైర్మన్‌కు కడమంచి ముత్తయ్య వినతి

### .ఢిల్లీలో రాజేంద్ర పాల్ గౌతమ్‌ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత

### .ఐదు దశాబ్దాల పార్టీ సేవలను గుర్తించాలని విజ్ఞప్తి

శంకర్‌పల్లి, జూన్ 18 (ప్రజా ప్రతిభ/సురేష్):

ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం తాను గత యాభై సంవత్సరాలుగా చేసిన సేవలను ఆయనకు వివరించారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పట్ల తనకు ఉన్న నిబద్ధత, విశ్వాసం, సేవా తత్పరత గురించి రాజేంద్ర పాల్ గౌతమ్‌కు వివరించిన కడమంచి ముత్తయ్య, ఎన్నో దశాబ్దాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలతో పాటు ప్రజలకు సేవలందిస్తున్నానని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, ఎస్సీ వర్గాల అభ్యున్నతి, పార్టీ విస్తరణ కోసం చేసిన కృషిని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం తాను అందించిన సేవలను గుర్తించి, కార్పొరేషన్ చైర్మన్ పదవిలో అవకాశం కల్పించాలని వినయపూర్వకంగా



కోరారు.పార్టీ అధిష్ఠానం తన సేవలను పరిశీలించి తగిన గుర్తింపు ఇస్తుందనే పూర్తి విశ్వాసం తనకు ఉందని తెలిపారు.పార్టీ పట్ల విధేయతతోనే తాను ఇంతకాలం రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించానని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం సాధన కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని కడమంచి ముత్తయ్య స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటూ, నాయకత్వం సూచించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.ఈ భేటీ కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

# దేవాలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా

### - ఘనంగా అభయుడి పాలకమండలి ప్రమాణ స్వీకారం

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి





కల్వకుర్తి / ఉర్కొండ జూన్ 18, ( ప్రజా ప్రతిభ ) ;

నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం ఉర్కొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం రోజు వైభవంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, నూతనంగా నియమితులైన పాలకమండలి చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి , ఇతర సభ్యులతో దేవాదాయ శాఖ మహబూబ్నగర్ జిల్లా ఇన్స్పెక్టర్ శకుంతల ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని, భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని, పాలకమండలి సభ్యులందరి సహకారంతో ఆలయాన్ని ఆదర్శంగా తీర్చిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. చివరగా భక్తులకు అన్నదానం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్య చంద్రారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ పాషా, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది , మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బంది సమయస్ఫూర్తి - ఇంటి వద్దే యువతికి సుఖ ప్రసవం

మదనపురం ప్రతినిధి పాశం దామోదర్ జూన్ 18 ప్రజా ప్రతిభ

వనపర్తి జిల్లా మదనాపురం మండలం పరిధిలోని కొన్నూర్ తండాలో 108 అత్యవసర సేవల సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక గర్భిణికి ఇంటి వద్దనే సుఖ ప్రసవం చేశారు.ఈ ఘటనలో తల్లి,మగబిడ్డ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారు. పూర్తి వివరాలకు వెళితే ... మండలం పరిధిలో కొన్నూర్ తండాకు చెందిన కస్తూరి,భర్త హనుమంతు,వయస్సు 21 అనే గర్భిణికి గురువారం ఉదయం 7 గంటల ప్రాంతంలో హఠాత్తుగా పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి.కుటుంబ సభ్యులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు.సమాచారం అందిన వెంటనే మదనాపురం 108 అంబులెన్స్ సిబ్బంది అయిన ఈఎంటి రాములు, పైలట్ రవి క్షణాల్లో బాధితురాలి ఇంటికి చేరుకున్నారు.?అప్పటికే కస్తూరికి నొప్పులు తీవ్రం కావడంతో, ఆసుపత్రికి తరలించే సమయం లేకపోవడాన్ని గమనించిన సిబ్బంది ఆలస్యం చేయకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించారు.నిపుణులైన సిబ్బంది చొరవతో ఇంటి వద్దనే కాన్పు చేయగా,కస్తూరి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.ప్రసవం అనంతరం తల్లి,బిడ్డలను క్షేమంగా పరీక్షించి,తదుపరి వైద్య సంరక్షణ కోసం వనపర్తి ప్రభుత్వ మాతృత్వ మరియు శిశు ఆరోగ్య కేంద్రానికి (ఎంసీహెచ్) తరలించి ఆసుపత్రిలో చేర్పించారు.

### గ్రామస్తుల అభినందనలు:

సమయానికి స్పందించి, ప్రాణాపాయ స్థితి నుండి తల్లి, బిడ్డలను కాపాడిన 108 ఈఎంటి రాములు,పైలట్ రవి వారిని కాపాడినందుకు వారి సిబ్బందికి సభ్యులు,బంధువులు మరియు కొన్నూర్ తండా గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, వారి సేవలను అభినందించారు.



# అభివృద్ధి పనులపై అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు

### వెల్దండ మండలంలో కలెక్టర్

### హేమంత కేశవ్ పాటిల్ విస్తృతంగా పర్యటించారు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి/శ్రీనివాస్‌జూన్ 18 ప్రజా ప్రతిభ:

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. గురువారం వెల్దండ మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్ గ్రామాలలో జిల్లా కలెక్టర్ పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వెల్దండ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న గృహాలను సందర్శించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఇంటి నిర్మాణ పనుల స్థితిగతులు, ప్రభుత్వ సహాయం అందుతున్న తీరు, ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాలను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ చేరవేయడం అధికారుల బాధ్యత అని తెలిపారు.ప్రభుత్వ నిబంధన మేరకు..ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేసి లబ్ధిదారులకు సకాలంలో గృహ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వెల్దండ గ్రామానికి చెందిన ఉడుత సుమాతమ్మ భర్త ఉడుత జంగయ్య దివ్యాంగుడని, ఆయనకు సదరం ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అంశాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధన మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడి వసతులు, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా వసతి గృహ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల అవసరాలు, భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండరాదని స్పష్టం చేశారు. మండలంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు, తదితర సమస్యలపై..ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ లక్ష్యాల సాధనలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అంతకుముందు పెద్దాపూర్ గ్రామంలోని నర్సరీలను పరిశీలించి మొక్కల పెంపకంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ బీసీ హాస్టల్ నూతన భవనం, నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, తదితర సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెల్దండ తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంఈవో చంద్రుడు నాయక్, వెల్దండ సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్, పెద్దాపూర్ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల గ్రామపంచాయతీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి కావలి చంద్రశేఖర్



(షాబాద్ జూన్ 18 ప్రజా ప్రతిభ)

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. గురువారం హైత బాద్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ యాదయ్య తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం తోపాటు అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని
ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వసంత, మాజీ సర్పంచ్ కాజామియా పటేల్, వార్డు సభ్యులు కావాలి రవి, బుడి గారి సత్తయ్య, పులి గారి బుచ్చమ్మ, నాయకులు మా అమ్మ జాంగిర్ అత్తిలి శ్రీనివాస్ రెడ్డి కావలి శ్రీరాములు వెంకటరెడ్డి, మమ్మద్ జానీ, శ్రీనివాస్ బాలయ్య, ప్రవీణ్ కుమార్ చంద్రారెడ్డి నరసింహ శేఖర్ గిరి అష్రత్ కృష్ణ షాహిద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చే సంవత్సరం 10వ తరగతిలో మండల్, జిల్లా టాపర్స్‌గా నిలిచిన

### విద్యార్థులకు విమానంలో టూర్కు పంపిస్తా...

### శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్...



శంకర్ పల్లి; జూన్ 18 (ప్రజా ప్రతిభ/సురేష్)

వచ్చే సంవత్సరం 10వ తరగతిలో మండల, జిల్లా టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు విమానంలో విహారయాత్రకు పంపిస్తానని శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. గురువారం తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కాగా గత పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్స్ గా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు రూ.5000/- చొప్పున ప్రైజ్ మనీ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో- ఆప్షన్ నెంబర్ ఎండి. మహమూద్, నాయకులు జూలకంటి పాండురంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుని శోభారాణి, ఏ ఏ పీ సి చైర్ పర్సన్ సరళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అధిక పీసులు అరికట్టాలి

### ఎస్ మల్లేష్ సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి



రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 18,(ప్రజా ప్రతిభ)

ప్రైవేట్ పాఠశాలల అధిక పీసులు అరికట్టాలని సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని గండిపేట మండల విద్యాధికారి వెంకటేశంకు సిపిఐ ఆధ్వర్యంలో ఆయన మండల కార్యవర్గ సభ్యులు ఎం.శంకరయ్యతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ...గుర్తింపు లేని ప్రవేట్ పాఠశాల ను రద్దు చేసినప్పటికీ సుమారు 184 ప్రవేట్ పాఠశాలలు గండిపేట్ మండల్ లో ఉన్నాయని తెలిపారు. పాఠశాలలన్నీ బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో అధిక క్లాసుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల ముక్కు పిండి ఇష్టారాజ్యంగా పీసులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్య తీసుకోవాలని విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా విద్యతోపాటు విద్యార్థులకు ఆటలు కూడా ముఖ్యమేనని కొన్ని పాఠశాలలలో గ్రౌండ్ లు కూడా లేవని కొన్ని పాఠశాలలు వీరికైన గదులలో విద్యాబోధన విద్యార్థులకు అర్థం కాని పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వీటి మీద తక్షణమే చర్య తీసుకోవాలని మండల విద్యాధికారి వెంకటేశంను ఆయన కోరారు.

## నార్సింగి సర్కిల్ 1206 వార్డును సందర్శించిన జోనల్ కమిషనర్

రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 18,(ప్రజా ప్రతిభ)



సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోన్ నార్సింగి సర్కిల్ 45లో 126 వార్డును శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ గురువారం పర్యవేక్షించారు.ఆ వార్డ్ లో ఉన్న సమస్యలను మరియు అభివృద్ధి పనులకు తనిఖీ చేసి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి,డిప్యూటీ ఈఈ శివ సాయి,ఏఈ సంతోష్,శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం,వర్క్ ఇన్స్పెక్టర్లు శేఖర్ మరియు అరుణ్ వార్డు శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ పాల్గొన్నారు.

## మల్కారంలో ఘనంగా వన మహోత్సవం

### మొక్కలు నాటిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 18,(ప్రజా ప్రతిభ)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం, శంషాబాద్ మండలం పరిధిలోని మల్కారం గ్రామంలో గురువారం 'వన మహోత్సవం' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన అందరి సామాజిక బాధ్యత అని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మరియు మల్కారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**కోయిలకొండ జూన్ 18 ప్రజా ప్రతిభ**

కోయిలకొండ మండలం ఉబ్బడి తండా గ్రామపంచాయతీలో అనారోగ్య కారణంతో కాట్రావత్ సంతోష్ నాయక్ మృతి చెందాడు. సంతోష్ నాయక్ మరణ వార్త విన్న గ్రామ సర్పంచ్ హరి సింగ్ నాయక్ వెంటనే మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెబుతూ ఓదార్చారు. సంతోష్ నాయక్ అంత్యక్రియలకు వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఉబ్బడి తాండ గ్రామపంచాయతీలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానంటూ గ్రామ సర్పంచ్ ఆర్థిక సాయం చేస్తూ ముందుకు సాగుతున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోవిందు నాయక్, వార్డు సభ్యులు బాల్య నాయక్, లాలు నాయక్, రాజు నాయక్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ



**కోయిలకొండ జూన్ 18 ప్రజా ప్రతిభ**

కోయిలకొండ మండలం రాజు నాయక్ తండ గ్రామపంచాయతీలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అఖిల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు రేవంత్ రెడ్డి సర్కార్ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాము నాయక్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ బాలమణి, చంద్రశేఖర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి

**మదనపురం ప్రతినిధి పాశం దామోదర్ జూన్ 18 ప్రజా ప్రతిభ**




వనపర్తి జిల్లా మదనాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తూ, నియామక పత్రం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. అనంతరం కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని,శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జియంఆర్. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు,వివిధ గ్రామాల ప్రజలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం

**హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు.**

**ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై అధికారులు చర్యలు ఎక్కడ.?**


**అడ్మిషన్ ఫీజు పేరుతో రూ. 2000వేల నుండి రూ. 5000వరకు వసూల్.**

**హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.?**

**ఇష్టానుసారంగా వ్యవహ రిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులే? పత్తాస్.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్.**






**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 18, ప్రజా ప్రతిభ:**

హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల వారు విద్యా వ్యాపారం చేస్తూ, అక్షరాలతో లక్షలరూపాయలు దోపిడీ చేస్తున్నారని హుజురాబాద్ లో బీటెక్ ఫీజుల కంటే ఎల్ కే జి ఫీజులే ఎక్కువగా ఉన్నాయని, అడ్మిషన్ ఫీజు పేరుతో రూ. 2000వేల నుండి 5000వరకు వసూలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, వరల్డ్ అని హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికే అనేక పాఠశాలలో పాఠశాలల ఆవరణలోనే వచ్చే విద్యా సంవత్సరం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని, ఫీజుల నియంత్రణ లేదని మౌలిక వసతుల కల్పనలేదని, ఇష్టానుసారంగా వ్యవహ రిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులే వత్తాసు పలుకుతూ వారికి అండగా నిలుస్తున్నా డీఈఓ ను ఎంఈవోను సస్పెండ్ చేయాలని వెంటనే హుజురాబాద్ నియోజకవర్గం లో నిబంధన విరుద్ధంగా అను మతులు లేకుండా నిర్వహణ లో ఉన్న, ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసు కొని అనుమతి లేని పాఠశాల పేర్లు బహిర్గతం చేయాలనిలేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ ఛాంబర్ ముట్టడిస్తామని రాము యాదవ్ హెచ్చరించారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**తెలంగాణ, ఆంధ్రా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎవరైనా ఏ గ్రంథమైన చదువుకోవచ్చు.**

**భారతదేశం, ప్రజాస్వామ్యదేశం ప్రతి పౌరుడు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు.**

**క్రిస్టియన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు హుజురాబాద్.**



**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 18, ప్రజా ప్రతిభ:**

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని తెలంగాణలో కానీ ఆంధ్రాలో కానీ రెండు తెలుగు రాష్ట్రాల లో ఎవరైనా ఏ గ్రంథమైన చదువుకోవచ్చు, చర్చిలకు వెళ్లొచ్చు, గుల్లకు గోపురాలకు వెళ్లొచ్చు, తిరుపతి కొండలకు, అలాగే చర్చిలకు కూడా వెళుతున్నాం. భారతదేశం అనగా ప్రజాస్వామ్య దేశం ప్రతి పౌరుడు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు అని భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవిష్యత్తు తరాలనుఉద్దేశించి ఆనాడే పొందుపరిచారు. కొన్ని రాజకీయ శక్తులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అంతే కాకుండా బైబిల్ చదవచ్చు భగవద్గీత చదువచ్చు అలాగే ఖురాన్ చదవచ్చు బౌద్ధ మతాన్ని కూడా అందులో ఉన్నటువంటి సారాంశాన్ని నేర్చుకోవచ్చు తప్పులేదు, అంతమాత్రాన కులాలు వేరు కావలసిన అవసరం లేదు, ఎస్సీలు, ఎస్సీలుగానేఉండాలి అని బైబిల్ అనేది ఒక మంచి బుక్కు దాన్ని అందరం చదవచ్చు తప్పులేదు? అది మతం కాదు?మార్గం దీన్ని రక్తాంతం చేయకూడదు. ఇట్లు క్రిస్టియన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు హుజురాబాద్ కరీంనగర్ జిల్లా.

# ప్రియ మిల్క్ డెయిరీ తరపున పెళ్లి కానుక అందజేత

**గన్నేరువరం, జూన్ 18 (ప్రజాప్రతిభ):**

గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన కొరివి నాగమ్మ-- మల్లయ్య దంపతుల కుమార్తె కొరివి సౌజన్య వివాహ సందర్భంగా ప్రియ మిల్క్ డెయిరీ తరపున రూ.5,000 నగదు సహాయాన్ని పెళ్లి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ మిల్క్ డెయిరీ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ కృష్ణారెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ శ్రీకాంత్, సీసీ మేనేజర్ మహేష్ నూతన వధూవరులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ప్రియ మిల్క్ డెయిరీ సామాజిక బాధ్యతలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి తన వంతు సహకారం అందిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెయిరీ సూపర్‌వైజర్లు, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు




# రోడ్డు నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులను ఆదుకునేలా కృషి..

**రోడ్డు నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులను ఆదుకునేలా కృషి..**

**మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్న సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి..**

**చిగురుమామిడి, జూన్ 17 ప్రజా ప్రతిభ**

నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో భాగంగా సుందరగిరి గ్రామంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులు అధైర్యపడవద్దని,బాధితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకునేలా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా దృష్టికి తీసుకెళ్తామని సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణ రెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో నాలుగు వరసల రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్లు,భవనాల శాఖ డిఈ రాజశేఖర్,ఏఈ సురేష్,సుందరగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ ల ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహ యజమానులకు గురువారం నోటీసులు అందజేశారు.రోడ్డు వెడల్పు కొరకు అవసరమైన స్థల సేకరణ కోసం నోటీసులు జారీ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.నోటీసులు జారీ చేసే క్రమంలో బాధితులు తాము ఇండ్లు కోల్పోతున్నామని, ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన లేదని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.బాధితులను ఆదుకునే విషయంలో సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిని వివరణ కోరగా అభివృద్ధి కొరకు గతంలో ఇచ్చిన తీర్మానం మేరకు అందరూ సహకరించవలసిందిగా కోరుతూ బాధితులకు అండగా ఉంటామని,ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ఇండ్ల స్థలాలు కానీ,ఇందిరమ్మ ఇల్లు గాని మంజూరు చేసేలా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి బాధితుల పక్షాన పూర్తిస్థాయిలో పాలకవర్గం కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ హామీ ఇచ్చారు.



# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు

**19వ డివిజన్ లో మురికి కాలువను దాని చుట్టూ పెరిగిన పెద్ద పెద్ద చెట్లను జెసిపి తొలగించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి**

**రామగుండం జూన్ 18 (ప్రజా ప్రతిభ)**

8 ఇంక్లైన్ కాలనీ లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు 19వ డివిజన్ లో 8 ఇంక్లైన్ కాలనీ లో అత్యంత పెద్దదైన మురికి కాలువను,దాని చుట్టూ పెరిగిన పెద్ద పెద్ద చెట్లను జెసిబి తొలగిస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజి రెడ్డి జిల్లా అధ్యక్షులు,రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సూచనల మేరకు రామగుండం అభివృద్ధిలో భాగంగా 8 ఇంక్లైన్ కాలనీ అన్ని డివిజన్ కు కనెక్ట్ అయిన మురికి కాలువ క్లీనింగ్ చేసి డ్రైన్ నిర్మించే పని మొదలైంది దీనికోసం సింగరేణి సంస్థ సౌజన్యంతో, మున్సిపల్ సిబ్బందితో పెద్దపెద్ద యంత్రాల సాయంతో కల్వర్టు క్లీనింగ్ తో పాటు ఎలక్ట్రికల్ లైన్ కింద ఉన్న చెట్లను కూడా తీసివేస్తున్నారు దీనివల్ల 8 ఇంక్లైన్ కాలనీ నివసిస్తున్న ప్రజలకి మురుగు వాసన నుంచి విముక్తి కలుగుతుంది. అలాగే డ్రైన్లు కలువలు ఎప్పటికప్పుడు క్లీన్ గా, మురుగునీరు పారుదల ఉంటుంది ఈ డ్రైన్ క్లినిక్ కి సహకరిస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కి, నగర మేయర్ మహంకాళి స్వామి కి 8ఇంక్లైన్ కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజీ రెడ్డి








# అస్వస్థకు గురైన చిన్నారులను..

## పరామర్శించిన కేటీఆర్, హరీష్ రావు.

## తంగళ్ళపల్లిలో అస్వస్థకు గురైన చిన్నారులను, పరామర్శించిన కేటీఆర్, హరీష్ రావు.



**వేములవాడ, ప్రతినిధి జూన్ 18 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ నగర్ కాలనీలో పానీ పూరి తిని అస్వస్థకు గురైన చిన్నారులను కేటీఆర్, హరీష్ రావు పరామర్శించారు. బాధిత చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను కోరారు. పాణి పూరి అమ్మిన యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు 500 లీటర్ల చల్లని మజ్జిగ పంపిణీ: బేంద్రం తిరుపతిరెడ్డి

**వేములవాడ, ప్రతినిధి జూన్ 18 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రజలకు 500 లీటర్ల చల్లని మజ్జిగ పంపిణీ చేస్తున్న బెంద్రం తిరుపతిరెడ్డి. ఇల్లంతకుంట మండల కేంద్రానికి వచ్చే వేలాది మంది ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు చల్లని ఉచిత మజ్జిగ బి. టి. ఆర్ (భద్రం తిరుపతి రెడ్డి) ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న (బెంద్రం తిరుపతిరెడ్డి) మండల యువజన సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలో 16 సంవత్సరాల నుండి ప్రతి వేసవి కాలంలో 100 రోజుల పాటు ఎండ నుండి ఉపశమనం కలిగించేందుకు



సమస్త ప్రజలకు మినరల్ వాటర్ తో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దప్పిక తీరుస్తున్నామని అన్నారు. ప్రతి గురువారం గేదె పాలతో 500 లీటర్ల చల్లని మజ్జిగ కూడా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ పుణ్య కార్యక్రమ సేవలో ఫౌండేషన్ సేవ ప్రతినిధులు మేకల మల్లేశం, గుగ్గిళ్ళ ఆంజనేయులు, భొంగోని శ్రీనివాస్, బొంగోని శ్రీనివాస్, ప్రయాణికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, స్థానిక మంత్రులకు, ఇన్చార్జికి పాలాభిషేకం

## మున్సిపాలిటీలకు 45 కోట్లతో మురిగినీటి సుద్ధి కరణ యంత్రాంగాన్ని మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్.

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకలు.

## హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు కానుకగా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రులు.

## ఈ ఘనత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కు దక్కింది.







**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 18, ప్రజా ప్రతిభ:**

హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలకు 45 కోట్లతో మురిగినీటి సుద్ధి కరణ యంత్రాంగాన్ని మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కు దక్కుతుంది ప్రణవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గార్లను ఒప్పించి ఈ మహత్తర కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని అమలు చేసి హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు కానుకగా ఇచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక మంత్రులకు అదే విధంగా నియోజకవర్గ ఇన్చార్జి వర్గీకరణ ప్రణవ్ కి పాలాభి షేకం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక మంత్రులకు అదే విధంగా నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పాలాభి షేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సాయిని రవి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, ఎగిత అశోక్, కుతాడి తిరుపతి, పాతకాల అనిల్, మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి, యాట్ల అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి లింగారావు, నాగమల్లి అశోక్, పొనగంటి రవీందర్, పొన్నగంటి మధు, పోతుల శ్రీనివాస్, పాత ప్రసాద్ రెడ్డి, రాజ్ కుమార్, కమలాకర్, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. సుంకరి రమేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మికుంట.

# సింగరేణిలో బ్రిటీష్ పాలన కొనసాగుతోంది: కల్వకుంట్ల కవిత

## - కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తాం.. గత తప్పులకు క్షమాపణ

## - ఓసీపీ-3, బేస్ వర్క్‌షాప్‌లో కార్మికులతో ముఖాముఖి

**రామగుండం, జూన్ 18 (ప్రజా ప్రతిభ):**

సింగరేణి బాయి బాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత రామగుండం ఓసీపీ-3, బేస్ వర్క్‌షాప్‌ను సందర్శించి కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణిలో ఇప్పటికీ బ్రిటీష్ పాలన కొనసాగుతోందని, కార్మికులను అధికారులు వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ధర్నాలు చేస్తే స్పందించే యాజమాన్యం, కార్మికులు ప్రశ్నిస్తే ఛార్జ్‌షీట్లు,





మెమోలు ఇవ్వడం సరికాదన్నారు. కార్మికుల హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.గతంలో టీజీబీకేఎస్‌లో ఉన్న సమయంలో అమల్లోకి వచ్చిన కొన్ని విధానాల వల్ల కార్మికులకు ఆర్థిక నష్టం జరిగిందని అంగీకరించిన కవిత, ఆ తప్పులకు కార్మికులకు బహిరంగంగా క్షమాపణ చెప్పారు. హెచ్‌హెచ్‌డీ బెనిఫిట్లు పూర్తిస్థాయిలో పునరుద్ధరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ స్కీమ్‌ను అందరికీ సమానంగా అమలు చేయాలని, రిఫరల్ ఆస్పత్రుల్లో కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణి విద్యా, వైద్య సదుపాయాలు గతంలో ఉన్న స్థాయిలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు.డిపెండెంట్ ఉద్యోగాల మంజూరులో జాప్యం, అలియాస్ పేర్లపై విజిలెన్స్ కేసులు, టెన్త్ పాస్ వంటి నిబంధనల పేరుతో ఉద్యోగాలు నిరాకరించడం కార్మిక కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న రెండు వేలకుపైగా డిపెండెంట్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని, ఉద్యోగ విరమణకు చేరువలో ఉన్న కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓపెన్‌కాస్ట్, అండర్‌గ్రౌండ్ మైనింగ్ రెండింటినీ సమానంగా అభివృద్ధి చేయాలన్నదే తమ విధానమని కవిత తెలిపారు. ప్రైవేటీకరణ వల్ల కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతోందని, భవిష్యత్తులో ఓపెన్‌కాస్ట్ గనులను కూడా సింగరేణియే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈపీ ఆపరేటర్లకు పదోన్నతుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని, నాసిరకం వాహనాలతో ప్రాణాలను పణంగా పెట్టి పని చేయాల్సి వస్తోందని అన్నారు. ఓపెన్‌కాస్ట్ గనుల్లో దుమ్ము సమస్య, భద్రతా లోపాలపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణి కార్మికుల క్వార్టర్ల పరిస్థితి దయనీయంగా మారిందని, ఖాళీగా ఉన్న ఇళ్లను ఆధునికీకరించి కార్మికులకు కేటాయించాలని సూచించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ప్రజాసేవ లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేనను స్థాపించానని, కార్మికుల ఆశీర్వాదం కోసం బాయి బాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. “ప్రశ్నించు -- పోరాడు -- పరిష్కరించు” అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని, అవకాశం కల్పిస్తే ప్రజలకు నిజమైన మార్పు తీసుకువస్తామని కవిత పేర్కొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ఒక వరం

## - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**కల్వకుర్తి / ఉర్కొండ జూన్ 18, ( జనం సాక్షి ) ;**

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం రోజు ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అందులో భాగంగా మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామానికి చెందిన నెల్లికుదురు రేణమ్మ, దుబ్బ అంజమ్మ కు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా ఇప్పపాడు గ్రామ సర్పంచ్ బెక్కర సునీత రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యరాణి శివ, పాలకమండలి సభ్యులు మాదారం శ్రీనివాస్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు దుబ్బ బాలస్వామి, మల్లేష్ , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.ం

# వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్: ఎల్లా పోసెట్టి.



**వేములవాడ, ప్రతినిధి జూన్ 18 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్ కళ తపస్వి ఎల్ల పోశెట్టి, పట్టణంలోనీ కోనాయిపల్లి నివాసి అయిన, ఆర్ట్ రచయిత కళాకారుడు రాజేశం గౌడ్ రేణుక గార్ల కనిష్ట పుత్రిక వివాహము, గురువారం రోజున ఘనంగా జరిగింది. వివాహ కార్యక్రమం వేములవాడ పట్టణంలోని రిసిక్ గార్డెన్స్ లో నిహారిక పెళ్లి శ్రీధర్ తో జరిగింది.వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టి యు ఎఫ్ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళ తపస్వి ఎల్ల పోశెట్టి, ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య, ఉత్తర తెలంగాణ కళాకారుల కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు ,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా సాంస్కృతిక కళా సంస్థల అధ్యక్షులు శ్రావణ పెల్లి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల విభాగం ఉపాధ్యక్షులు కనపర్తి హన్మాండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, కోశాధికారి చిలుముల రమేష్, మామిళ్ళ సత్తయ్య, సావనపల్లి లచ్చయ్య, వేముల దుర్గయ్య, వేదిరే రవి ,బాలు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెళ్లికూతురు బంధువులు మరియు పెళ్లి కుమారుని బంధువులు, స్నేహితులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.ం

# అమ్మ మాట అంగన్వాడి బాట



**రాయికల్, జూన్ 18 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ మండలం వడ్డెర కాలనీ (శివాజీ నగర్) అంగన్వాడి కేంద్రంలో గురువారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జగిత్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన ప్రతి ఒక్క పిల్లలని అంగన్వాడి కేంద్రానికి పంపాలని కార్పోరేట్ స్కూల్ లకు ధీటుగా అంగన్వాడి పని చేస్తుందని, మంచి వాతావరణంలో అనువైన పద్ధతిలో ఆటపాటలతో సృజనాత్మకతలతో పిల్లలకి విద్యను బోధిస్తూ ఆటలలో పాటలలో జనరల్ నాలెడ్జిలో పిల్లలను ముందు స్థానంలో ఉంచుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, వార్డు సభ్యులు మాధురి మురళి, కార్యదర్శి అమీర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, టీచర్ నా నవ్యశ్రీ, అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, ఆయమ్మ లక్ష్మి, పిల్లల తల్లులు సంధ్య, లక్ష్మీ, లతిక, శ్రీలత, నవ్య , శైలజ, పూజ , రాజశ్రీ, వెంకమ్మ ,అనూష తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో మున్సిపల్ కార్మికుల నిరసన దీక్ష

**వేములవాడ, ప్రతినిధి జూన్ 18 (ప్రజా ప్రతిభ)**



రాజన్న సిరిసిల్ల జిల్లా లో వేములవాడ మున్సిపల్ కార్మికుల దీక్ష కార్యక్రమం జరిగింది.

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నాడు వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు వైద్య సదుపాయం, ఉద్యోగ భద్రత, మరియు చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మరియు 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, వారు డిమాండ్ చేశారు. నాయకులు మూసం రమేష్, గుర్రం అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



**రాయికల్,జూన్ 18 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని 4వ అంగన్వాడి కేంద్రంలో గురువారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాల పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు అనురాధ, సుజాత, సహారా, బుజ్జమ్మ, కవిత, రమ్య,తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో ఎక్సైజ్ దాడులు



**రాయికల్,జూన్ 18 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ మండలంలోని అల్లీపూర్, రాజానగర్ తండా, ఒడ్డెలింగాపూర్, రాయికల్ ఒడ్డెర కాలనీల్లో ఎక్సైజ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. అల్లీపూర్‌లో నాటుసారా విక్రయిస్తున్న శ్రీరాముల యమున నుంచి 2 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పాత నేరస్థులు, అనుమానితులు ఐదుగురిని రాయికల్ తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్, ఎస్సై స్వప్న తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 28 రోజుల హుండీ ఆదాయం





**వేములవాడ, ప్రతినిధి జూన్ 18 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో, గత 28 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన ఉండి ఆదాయం, వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. రూ. 1, 70,65,200/నగదు రూపంలో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా. .మిశ్రమ బంగారం-080 గ్రాములు, 500 మిల్లి గ్రాములు, మిశ్రమ వెండి-07 కిలోల 400 గ్రాములు, వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో రమాదేవి గారు, కరీంనగర్ ఏసి ఆఫీస్ పరిశీలకులు రాజమౌళి, డి ఈ ఓ భాస్కర శర్మ, పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్య నిర్వహణ అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది ,పోలీస్ సిబ్బందితో పాటు శ్రీ రాజ రాజేశ్వర సేవాసమితి వారు పాల్గొన్నారు.

## రేబర్తి గ్రామంలో వర్షాల కోసం గ్రామ దేవతలకు జలాభిషేకం



**మద్దూరు జూన్18, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మద్దూర్ మండలంలోని రేబర్తి గ్రామంలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల పంటలు సమృద్ధిగా పండాలని గ్రామానికి మంచి వర్షాలు కురవాలని కోరుతూ గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ దేవతలకు, బొడ్రాయికి జలకడవలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు బతుకమ్మలు ఆడి గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. గ్రామ ప్రజలు, రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బియ్య రమేష్, వార్డు సభ్యులు కడవేరు మహేశ్వరి, బోడపట్ల నరేష్, స్రవంతి, ఎర్రబచ్చల శ్రీకాంత్, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి

**మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్**

**యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదు**

**ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్ మరియు మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదు**

**ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం**

**రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**రైతులకు నాణ్యమైన సేవలందించాలి**

**నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**పారదర్శక సేవలతో రైతుల విశ్వాసం పొందాలిలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని, జిల్లాలో యూరియా కొరత లేదని, ప్రస్తుతం 6300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదని రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో యూరియా సరఫరా విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ యూరియా కోసం యాప్ రూపొందించడం జరిగిందని రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకుని సమయానికి అనుగుణంగా డీలర్స్ దగ్గరకు వెళ్లి అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకువచ్చన్నారు. యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదని ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్, మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదనీ ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు సమన్వయం పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా రైతు సేవ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలె సూచించారు. ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్‌లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలక అనుగుణమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

నకిలీ (లేదా) నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలి

**ఒక్క ఓటరు కూడా తప్పిపోవద్దు.**

**బీఎల్ఓలకు కలెక్టర్ ప్రతిమా సింగ్ దిశానిర్దేశం.**







మెదక్ జిల్లా బ్యూరో, ప్రజా ప్రతిభ.. (ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు జరగనున్న ఎస్.ఐ.ఆర్ సర్వేపై పాపన్నపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సర్వేలో బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల పరిశీలన, మృతి చెందినవారు, వలస వెళ్లినవారు, రెండు చోట్ల పేర్లు ఉన్నవారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. సర్వే కాలంలో బీఎల్ఓలకు వారి శాఖల దైనందిన విధుల నుంచి నెల రోజుల పాటు మినహాయింపు ఇచ్చామన్నారు. దీనిపైనే పూర్తి దృష్టి పెట్టి, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వీఐపీల మ్యాపింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఓటీపీని ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు చెప్పవద్దని, ఇది నేరమని హెచ్చరించారు. కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, సంబంధిత బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నా రు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ

**-2026 - ఒకటి కంటే ఎక్కువ ఓటరు నమోదుల నివారణపై అవగాహన కల్గి ఉండాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య ))







భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ సార్ -2026 కార్యక్రమం నిర్వహించబడుతున్న సందర్భంగా, ప్రజలు , రాజకీయ పార్టీలు ఓటరు నమోదుకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్లు 17, 18 మరియు 31 ప్రకారం: సెక్షన్ 17: ఏ వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటరు జాబితాలలో పేరు నమోదు చేసుకోవడానికి అర్హుడు కాదు అని అన్నారు. సెక్షన్ 18: ఒకే నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో ఒకటి కంటే ఎక్కువ సార్లు పేరు నమోదు చేసుకోవడానికి ఏ వ్యక్తికీ అర్హత లేదనీ,సెక్షన్ 31: ఓటరు జాబితా తయారీ, సవరణ, సరిదిద్దడం, పేరు చేర్పు లేదా తొలగింపుకు సంబంధించి ఎవరైనా కావాలని తప్పుడు సమాచారం లేదా అసత్య ప్రకటన సమర్పించినట్లయితే, వారికి ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడే అవకాశం ఉందన్నారు .ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సందర్భంగా ఓటర్లు తమ పేరు ఒకే చోట మాత్రమే నమోదు అయి ఉందో లేదో పరిశీలించుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే సంబంధిత ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు ,ప్రజలు ఈ నిబంధనలపై విస్తృత అవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛమైన ఖచ్చితమైన ఓటరు జాబితాల తయారీలో సహకరించాలని కోరారు.

# 3 గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**కొడిపల్లిలో ఎహె చ్. ఏ. పి డైరీ షాప్ ప్రారంభం**



**ప్రభుత్వ పథకాలు పేదలకు చేరాలి: ఆవుల రాజిరెడ్డి**

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య.

నర్సాపూర్ నియోజకవర్గం, ప్రజా ప్రతిభ: నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హస్తాల్‌పూర్, బస్వాపూర్, పంబండ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం కొడిపల్లి మండల కేంద్రంలో నూతన ఎహె ఏ పి. డైరీ షాప్‌ను ప్రారంభించారు. స్థానిక వ్యాపారాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నా రు

## ఇంచర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒత్తిడి లేని నాణ్యమైన విద్య లభిస్తుంది - సర్పంచ్ మునినిపెల్లి కుమార్ గౌడ్**



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్ 18(ప్రజా ప్రతిభ )

ఇంచర్ల గ్రామ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ మునినిపెల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడిన సర్పంచ్, ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒత్తిడి లేని, ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల్లో మార్కులు, ప్రతిష్ఠ కోసం విద్యార్థులపై అధిక ఒత్తిడి పెడుతున్నారని, దీనివల్ల పిల్లలు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వ్యక్తిత్వ వికాసంలోనూ ముందుంటారని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న అనేక మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేశారని గుర్తుచేస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి అశోక్, పంచాయతీ కార్యదర్శి జంపాల అరుణ్, వార్డు సభ్యుడు మనోహర్, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు సుమలత, గాయత్రీ దేవి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పేరుతో ఫేక్ వాట్సాప్ సందేశాలు

**-ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి...**

ములుగు జిల్లా ప్రతినిధి /జూన్ 18(ప్రజా ప్రతిభ )



ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పేరుతో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు వాట్సాప్ ద్వారా నకిలీ సందేశాలు పంపిస్తూ అధికారులు, సిబ్బందిని సంప్రదించే ప్రయత్నం చేస్తున్నారని కలెక్టర్ హెచ్చరించారు.

జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు ఇటువంటి ఫేక్ మెసేజ్‌లు, కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సంబంధించిన అధికారిక సమాచార వ్యవహారాలు కేవలం అధికారిక మార్గాల ద్వారానే జరుగుతాయని స్పష్టం చేశారు.

తెలియని నంబర్ల నుంచి కలెక్టర్ పేరు, ఫోటో లేదా ఇతర వివరాలను ఉపయోగించి వచ్చే సందేశాలను నమ్మవద్దని, అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగం లేదా స్థానిక పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.

## ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం

**ఎస్ఐఆర్ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**




ములుగుజిల్లా ప్రతినిధి, జూన్ 18:( ప్రజా ప్రతిభ)




ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఆయన పరిశీలించి, అక్కడ ప్రజలకు అందిస్తున్న సేవల తీరును సమీక్షించారు. హెల్ప్ డెస్క్ ద్వారా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, నమోదు, పరిష్కార విధానాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలను సకాలంలో అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని, పేర్ల చేర్పు, తొలగింపు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.హెల్ప్ డెస్క్‌ను ఆశ్రయించే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేసి, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు నమోదు ప్రక్రియ అత్యంత కీలకమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చందర్ శేఖర్, డీపీఆర్వో రఫిక్, అడిషనల్ పీడీ శ్రీనివాస్, ఎన్నికల డీటీ నితీష్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వంట కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేత**





ములుగు జిల్లా ప్రతినిధి/ జూన్ 18:( ప్రజా ప్రతిభ )

పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న వంట కార్మికులకు గత తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న అల్పాహార బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదాయం లేకపోయినా, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి, నెలల తరబడి బిల్లులు రాకపోయినా బాధ్యతగా వంటలు చేస్తున్న కార్మికులను చిన్నచిన్న కారణాలు, రాజకీయ ఒత్తిళ్లు లేదా డ్వాక్రా సంఘాల పేరుతో తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10,000 వేతనం అమలు చేయాలని కోరారు. అలాగే "సెంట్రలైజ్డ్ కిచెన్" విధానం పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించరాదని, స్థానికంగా పనిచేస్తున్న కార్మికుల ఉపాధికి భంగం కలిగించే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో వంట కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సమస్యలు పరిష్కరించినప్పుడే పథకం సమర్థవంతంగా అమలవుతుందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయడంతో పాటు కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, నాయకులు కవిత, పార్వతి, కొమురక్క, రామక్క తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాల పరిరక్షణతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

**బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి-జగదీష్**

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 18( ప్రజా ప్రతిభ )



ములుగు మున్సిపాలిటీ పరిధిలోని జీవంతరావుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి--జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయి దేవత ఆశీస్సులు పొందారు.అనంతరం గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు మరియు యువతతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న నాగజ్యోతి--జగదీష్ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని బొడ్రాయి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బొడ్రాయి ప్రతిష్ట వంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తాయని అన్నారు."సంప్రదాయాల పరిరక్షణతోనే సమాజ అభివృద్ధి సాధ్యం" అని పేర్కొన్న ఆమె, గ్రామ దేవతల పట్ల భక్తి, సంస్కృతి పట్ల గౌరవం కొనసాగినప్పుడే గ్రామాల అభివృద్ధి మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత పెంపొందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన నాగజ్యోతి--జగదీష్‌కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు మండల మాజీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు వేములపల్లి భిక్షపతి, బైకని సాగర్, కాకి పురుషోత్తం, గొర్రె సమ్మయ్య, దూడబోయిన శ్రీనివాస్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కొమరం సిద్ధు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటూరునాగారం ఐటీఐ కళాశాలను సందర్శించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత

**వనమహోత్సవంలో మొక్కలు నాటి , అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను పరిశీలించిన సర్పంచ్**

ములుగు జిల్లా ప్రతినిధి/ జూన్ 18:( ప్రజా ప్రతిభ )



ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గురువారం స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే విస్తృత స్థాయిలో హరితహారం కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.తదుపరి కళాశాలలో నూతనంగా ప్రారంభమైన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన ఆధునిక సాంకేతిక పరికరాలు, యంత్రాలు, శిక్షణా విధానాలను పరిశీలించారు. సెంటర్‌లో అందిస్తున్న శిక్షణ, విద్యార్థులకు కలిగే ఉపాధి అవకాశాల గురించి కళాశాల అధికారులు, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక విద్య ఎంతో అవసరమని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా విద్యార్థులు ఆధునిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. ఇటువంటి సదుపాయాలు గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.కళాశాలలో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడికి వస్తున్నాను సార్.. పాఠశాలల్లో సందడే సందడి

**వేసవి సెలవులకు ముగింపు.. తెలంగాణలో ఘనంగా పాఠశాలల పునఃప్రారంభం**

**విద్యార్థులకు హారతులతో స్వాగతం పలికిన ఉపాధ్యాయులు**

మధిర, జూన్ 18 (ప్రజా ప్రతిభ):

వేసవి సెలవులు ముగియడంతో తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలలు మళ్లీ విద్యార్థుల కేరింతలతో కళకళలాడుతున్నాయి. తీవ్ర ఎండల కారణంగా ప్రభుత్వం సెలవులను జూన్ 15 వరకు పొడిగించగా, అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొన్ని విద్యాసంస్థలు అమావాస్య నేపథ్యంలో జూన్ 17న తరగతులను ప్రారంభించాయి.మధిర మండలంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం పాఠశాల పునఃప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి విద్యార్థులకు హారతులు ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు. సెలవుల అనంతరం స్నేహితులను కలుసుకున్న విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాఠశాల ఆవరణను సందడిగా మార్చారు.ఈ సందర్భంగా హెచ్ఎం భారతి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని సూచించారు. సెలవులను ఆనందంగా గడిపిన విద్యార్థులు ఇకపై చదువుపై శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో కొత్త ఉత్సాహం కనిపించిందన్నారు.పాఠశాలల ప్రారంభంతో విద్యా వాతావరణం మళ్లీ పుంజుకోవడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల కేరింతలు, నవ్వులు, సందడితో పాఠశాల ప్రాంగణాలు మరోసారి సందడిగా మారాయి.





# ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణకు సన్నద్ధం కావాలి

### ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏల పాత్ర కీలకం

### శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా ప్రతినిధి/ జూన్ 18( ప్రజా ప్రతిభ)



ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అన్నారు.గురువారం ఎస్.ఐ.ఆర్ నిర్వహణ, బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏల శిక్షణ తరగతుల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరుకు సరైన నమోదు, మార్పులు, సవరణలు ఖచ్చితంగా జరిగేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా, డూప్లికేట్ నమోదులను గుర్తించి, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించేలా బి.ఎల్.ఓలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ శుక్రవారం ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల వారికి ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల వారికి పి.ఎస్.ఆర్ గార్డెన్, గోవిందరావుపేటలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 20వ తేదీ శనివారం ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల వారికి ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో, 22వ తేదీ సోమవారం కొత్తగూడ, గంగారం మండలాల వారికి కొత్తగూడ రైతు వేదికలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, పేరు, చిరునామా మార్పులు, డూప్లికేట్ నమోదుల గుర్తింపు, అభ్యంతరాల పరిశీలన, ఎన్నికల నిబంధనలు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు..మండలాల పరిధిలోని బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏలకు ముందస్తు సమాచారం అందించి, శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ములుగు నియోజకవర్గ పరిధిలోని 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రతి కేంద్రానికి బి.ఎల్.ఓలు, సంబంధిత సూపర్వైజర్ల పేర్లు, సంప్రదింపు వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, ఈ.ఆర్.ఓ కార్యాలయ నోటీస్ బోర్డుల ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వారీగా పోలింగ్ స్టేషన్ నంబర్, పేరు, సంబంధిత బి.ఎల్.ఓ పేరు, మొబైల్ నంబర్, బి.ఎల్.ఓ సూపర్వైజర్ పేరు, మొబైల్ నంబర్ వివరాలను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచాలన్నారు.ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సేవలు, మార్గదర్శకత్వం అందించడంలో బి.ఎల్.ఓలు కీలకంగా వ్యవహరించాలని, పారదర్శకత, ఖచ్చితత్వం, ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ మహేందర్ జి,ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కృష్ణవేణి, అన్ని మండలాల తహసీల్దార్లు సంబంధిత అధికారులు, ఎన్నికల సూపరిండెంట్ సలీం, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నితీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు

### తప్పిదాలకు తావులేకుండా చిత్తశుద్ధితో నిర్వహించాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి








నిజామాబాద్, బ్యూరో జూన్ 18 ( ప్రజా ప్రతిభ)

పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్ సర్వేను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో గురువారం నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎస్.ఐ.ఆర్ సర్వే నిర్వహణ తీరుతెన్నులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే ఎలా చేయాలి, ఏయే అంశాలను పరిశీలించాలి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పాటించాల్సిన పద్ధతులపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి కీలక అంశాలను వివరిస్తూ బీ.ఎల్.ఓలకు దిశానిర్దేశం చేశారు.ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఓ లు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు మ్యాపింగ్ ను పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహణలో పాల్గొంటున్న బీ.ఎల్.ఓలకు సర్వే కాలంలో నెల రోజుల పాటు వారివారి శాఖలకు సంబంధించిన దైనందిన విధుల నుండి మినహాయింపు కల్పించారని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎస్.ఐ.ఆర్ పైనే పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరిస్తూ, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్ళారా, మృతి చెందారా, రెండు చోట్ల పేర్లు ఉన్నాయా అనే అంశాలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే వివరాల ఆధారంగానే ఓటరు జాబితాను రూపొందించనున్న దృష్ట్యా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే జరపాలని హితవు పలికారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర వి.ఐ.పీల మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టీ.పీని ఇతరులకు తెలుపకుడదని, ఇలా చేయడం నేరంగా పరిగణించబడుతుందని జాగ్రత్తలు సూచించారు. ప్రతి ఓటరుకు రెండు చొప్పున ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని, వాటిని ఓటరు సరైన విధంగా పూరించారా అన్నది పరిశీలించాలని అన్నారు. పూరించిన ఒక ఫారంను తీసుకుని, మరో ఫారంను ఓటరుకు ఎక్ నాలెడ్జ్ రూపంలో అందించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రీ-మ్యాపింగ్ చేసుకున్న ఓటర్లకు సంబంధించి కూడా ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటే, వాటిని సరి చేయవచ్చని తెలిపారు. ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగి ఉండేలా చూడాలన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తవుతున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడుతుందని, ఈ మేరకు కొత్త ఓటర్లు ఉంటే ఫారం-6 తో పాటు ధృవీకరణ పత్రం తీసుకోవాలని తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలలో ఉంటున్న వారి ఎన్యుమరేషన్ ఫారంపై వారి కుటుంబ పెద్ద సంతకం తీసుకోవచ్చని సూచించారు. 01 జూలై 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. 01 జూలై 1987 నుంచి 02 డిసెంబర్ 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి, తాతయ్య లేదా నానమ్మ ఎవరిదైనా ఒకరి ధ్రువపత్రం సమర్పించాలని, 02 డిసెంబర్ 2004 తర్వాత జన్మించిన వారు స్వీయ ధృవీకరణతో పాటు తల్లిదండ్రులు ఇద్దరి ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, ముసాయిదా జాబితా అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, దరఖాస్తులను పరిష్కరించి, అక్టోబర్ 01న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో బీ.ఎల్.ఓల కృషితో జిల్లాలోనే అత్యధికంగా ప్రీ-మ్యాపింగ్ 93.5 శాతం జరిగిందని, ప్రస్తుత చివరి దశలో ఇదేవిధమైన కృషిని కొనసాగిస్తూ వంద శాతం మ్యాపింగ్ జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. షెడ్యూల్ మేరకు నిర్ణీత గడువు లోపు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పక్కాగా పూర్తయ్యేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలకు సూచించారు. శిక్షణా తరగతులలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓలు, బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### నగర మేయర్,మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్, బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ)

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ కూరగాయల ఉమారాణి, మున్సిపల్ కమీషనర్ దిలీప్ లు పేర్కొన్నారు. గురువారం నగరంలోని 3, 7, 39 డివిజన్లలో విస్తృత పర్యటన నిర్వహించిన మేయర్, మున్సిపల్ కమిషనర్ లు మాట్లాడుతూ నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మెరుగైన పౌర సేవల అందజేత లక్ష్యంగా 3, 7, 39 డివిజన్లలో పర్యటిస్తూన్నామన్నారు.. స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ, ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు.ఈ సందర్భంగా పలు కాలనీల్లో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను మేయర్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలు, డ్రైనేజీ కాలువల నిర్వహణ లోపాలు, రోడ్ల దుస్థితి, పారిశుద్ధ్య సమస్యలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును ఓపికగా విన్న మేయర్, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించిన మేయర్ ఉమారాణి , మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ నగర పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. చెత్త సేకరణ, కాలువల శుభ్రత, దోమల నివారణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరాను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం నగర పాలక సంస్థ ముఖ్య బాధ్యత అని అన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమస్యలు ఉన్న చోట వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ నజీర్, స్థానిక కార్పొరేటర్లు, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సంబంధిత కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణలో విశ్వవిద్యాలయాల పరిస్థితి దారుణం

### జిల్లాలోని ప్రాజెక్టుల్లో పూడిక తొలగింపు పై దృష్టి సారించాలి..

### పసుపు బోర్డ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్..

### మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ...

నిజామాబాద్, బ్యూరో జూన్ 18 (ప్రజా ప్రతిభ)



తెలంగాణలో విశ్వవిద్యాలయాల పరిస్థితి దారుణంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు.. గురువారం ఆయన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న 19 విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే విశ్వవిద్యాలయాలకు తగిన నిధులు అందకపోవడం వల్ల పరిశోధన ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, ఇతర మౌలిక సదుపాయాలు అధ్వన్యంగా ఉన్నాయన్నారు. బడ్జెట్లో విద్యకు నిధులు కూడా అంతంత మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు. 2026-27 బడ్జెట్లో విద్య రంగానికి కేవలం 8.2 శాతం మాత్రమే కేటాయించడం తగదన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సిఫారసు ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో కనీసం 18 శాతం విద్యకు కేటాయించాలని సూచించిందని గుర్తు చేశారు. జిల్లాలో నిజాంసాగర్ ప్రాజెక్టు ఉత్తర తెలంగాణకు జీవనాడి అని మాజీ గవర్నర్ దత్తాత్రేయ పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా గతంలో 2.75 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడిందని, ప్రాజెక్టు ప్రభావం ఆయకట్టు మార్పులు ఇతర కారణాలవల్ల ప్రస్తుతం ఆయకట్టు 2.35 లక్షల ఎకరాలకు తగ్గిందన్నారు. ప్రధానంగా పూడిక తొలగింపు, కాలువలు, ఆధునీకరణ నీటి నిల్వ సామర్థ్యం పెంపు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. అలాగే మోర్తాడ్,బాల్కొండ,ఆర్మూర్ ప్రాంతాల రైతులు ఇప్పటికీ సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పెద్ద వాగు వంటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మించి ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ పై అనేక హామీలు ఇచ్చిందన్నారు. కానీ రెండున్నరలు గడిచిన దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. జిల్లా పసుపు రైతులతో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జిల్లాలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. బోర్డు ద్వారా పసుపు ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెరిగిందన్నారు. ప్రధానంగా ఎగుమతులు పెరగడం, విలువ ఆధారిత ఉత్పత్తులకు ప్రోత్సాహం లభించడం, రైతులకు మెరుగైన ఆదాయం అందడం వంటి ప్రయోజనాలు కలుగుతున్నాయన్నారు. పార్టీ కోసం బూతు స్థాయి కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరూ కష్టపడాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఆయన సూచించారు. పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం పని చేయాలన్నారు. భవిష్యత్తులో మహిళా బిల్లు, డిలివిటేషన్ కచ్చితంగా అమలవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, టక్కర్ హనుమంత్ రెడ్డి, బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, ముక్కా దేవేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అరణ్య అర్బన్ పార్కును వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేసిన సీ.ఎం

### పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

### వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు

నిజామాబాద్ బ్యూరో జూన్ 18 (ప్రజా ప్రతిభ)





నిజామాబాద్ నగర శివారులో గల మాక్లూర్ మండలం చిన్నాపూర్ వద్ద ఏర్పాటు చేసిన అరణ్య అర్బన్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చువల్ పద్ధతిలో గురువారం గుర్రంగూడ నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అర్పన, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, వి. భుజంగ రావు, అదనపు డీసీపీ శుభం ప్రకాష్ నగ్రాలే, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తదితరులు అరణ్య అర్బన్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సఫారీ వాహనంలో పర్యటించి అర్బన్ పార్క్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఓపెన్ జిమ్ లు, వాకింగ్ ట్రాక్, ప్లే జోన్ ఏరియా, కల్వర్టులు, పర్కులేషన్ ట్యాంకులు, వాచ్ టవర్, సోలార్ ద్వారా నడిచే బోరుబావులు, రోడ్డు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, అటవీ ప్రాంతాన్ని కాపాడడానికి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు, ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అటవీ ప్రాంత అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో అటవీ శాఖ కార్యక్రమాలను సైతం ప్రభుత్వం కొనసాగించిందని గుర్తు చేశారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెట్లు నరకడం ఎంతో సులభం అని, కానీ పర్యావరణానికి, ప్రాణికోటికి ఎంతో మేలు చేకూర్చే మొక్కలు నాటి, వాటిని కాపాడడం గురించి ఎంతో మంది తమకు ఎందుకులే అని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి భాగస్వామ్యం ఉన్నప్పుడే, పచ్చదనం పెంపొందించబడుతుందని అన్నారు. జిల్లాలో అటవీ శాఖ పరంగా చేపట్టే కార్యక్రమాలకు. జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, 63వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని, నిజామాబాద్ నగరానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనే 476 ఎకరాల విస్తీర్ణంలో అరణ్య అర్బన్ పార్క్ ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దైనందిన కార్యకలాపాలతో అలసిన వారికి అర్బన్ పార్క్ ఆహ్లాదం పంచుతుందని, వ్యాయామం చేసుకునే వారికి మరింత వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. అర్బన్ పార్క్ లో మరిన్ని వసతులు అందుబాటులో తెచ్చేలా జిల్లా యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు. అర్బన్ పార్క్ లో అసాంఘిక శక్తులకు ప్రవేశం లేకుండా గట్టి నిఘా ఉంచాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ ప్రాంత సంరక్షణ, విస్తీర్ణం పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. పచ్చదనం పెంపొందించే కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అడవులకు నష్టం కలిగించే వారి పట్ల అటవీశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయన్న, డీఎఫ్ఓ సుధాకర్, సర్పంచ్ లు కే.లత, గంగాధర్, చిన్నా, విద్యార్థిని, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు లేఖ విద్యార్థుల అవస్థలు

నిజామాబాద్ బ్యూరో జూన్ 18(ప్రజా ప్రతిభ)

ఆర్మూర్ మరియు పరిసర ప్రాంతాల గ్రామాల నుండి ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు వివిధ కళాశాలలకు ప్రయాణిస్తున్నారు. అయితే కళాశాల సమయాలకు అనుగుణంగా సరిపడా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల్లో అధిక రద్దీ కారణంగా విద్యార్థులు కళాశాలలకు ఆలస్యంగా చేరుకోవడంతో పాటు తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో కూడా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో కళాశాల సమయాలకు అనుగుణంగా ఉదయం మరియు సాయంత్రం అదనపు బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్మూర్ టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు బీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు షాహిద్ అలీ తెలిపారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా, వారి రవాణా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని టీఎస్ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించి అవసరమైన బస్సు సౌకర్యాలను కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అబ్రార్, ఇర్షాద్, రిజ్వాన్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.





# వెంకీ-కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్‌కు ఘన శ్రీకారం

- వెంకటేశ్, కల్యాణ్ రామ్ హీరోలుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో కొత్త సినిమా
- వెంకీ సరసన కీర్తి సురేశ్, కల్యాణ్ రామ్‌కు జోడీగా కృతి శెట్టి
- షైన్ స్క్రీన్స్, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్త నిర్మాణం

టాకీస్: టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తి రేపుతున్న భారీ మల్టీస్టారర్ చిత్రానికి ఈరోజు అధికారికంగా అంకురార్పణ జరిగింది. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ తొలిసారి కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా పూజా కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్రరావు, నిర్మాత అల్లు అరవింద్ వంటి సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ సినిమాలో కథానాయికల వివరాలను కూడా చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది. వెంకీ సరసన జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేశ్ నటిస్తుండగా, కల్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి నటించనుంది. దగ్గుబాటి, నందమూరి హీరోల కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్ర నిర్మాణంలో సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంస్థలు భాగస్వామ్యం వహిస్తున్నాయి. జాతీయ అవార్డు విజేత జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి, చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.



# బ్లాక్ అవుట్‌ఫిట్‌లో స్టైలిష్ కమ్‌బ్యాక్ ఇచ్చిన 'మోనాల్ గజ్జర్'

- పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో సోషల్ మీడియాలో వైరల్.. గ్లామర్ లుక్‌కు ఫ్యాన్స్ ఫిదా

టాకీస్: గుజరాతీ భామ, ప్రముఖ నటి మోనాల్ గజ్జర్ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో సోషల్ మీడియాను ఆకర్షిస్తోంది. అల్లరి నరేష్ నటించిన 'సుడిగాడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అందాల భామ, అనంతరం 'బిగ్ బాస్' తెలుగు సీజన్-4 ద్వారా విశేష ఆదరణ పొందింది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొత్త ఫొటోషూట్ చిత్రాలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

ఆల్-బ్లాక్ అవుట్‌ఫిట్‌లో అదిరిపోయిన లుక్

తాజా ఫొటోషూట్‌లో మోనాల్ గజ్జర్ పూర్తిగా బ్లాక్ థీమ్‌లో రూపొందించిన మోడరన్ కో-ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయింది. డీప్ ప్లంజింగ్ వీ-నెక్ డిజైన్, నడుము భాగంలో కటౌట్ స్టైల్, రఫుల్డ్ పెప్లమ్ హెమ్‌తో కూడిన స్లీవ్‌లెస్ టాప్ ఆమెకు ప్రత్యేకమైన స్టైలిష్ లుక్‌ను అందించింది. దీనికి జతగా హై-వైస్టెడ్ వైడ్-లెగ్ ట్రౌజర్స్ ధరించి ట్రెండీ ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది.

మినిమల్ యాక్సెసరీస్‌తో రాయల్ టచ్

అవుట్‌ఫిట్‌కు తగ్గట్టుగా మోనాల్ మినిమల్ యాక్సెసరీస్‌ను ఎంపిక చేసుకుంది. చేతికి మెటాలిక్ వాచ్, స్టైలిష్ బ్రాస్లెట్, వేలికి కాక్టెయిల్ రింగ్ ధరించి తన లుక్‌ను మరింత ఎలిగెంట్‌గా మలిచింది. సహజమైన చిరునవ్వు, ఆకర్షణీయమైన హావభావాలు, స్టైలిష్ పోజులు ఫొటోషూట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

"గ్లో-అప్ కాదు.. కమ్‌బ్యాక్ నా లక్ష్యం"

ఈ ఫొటోలకు మోనాల్ జత చేసిన క్యాప్షన్ ప్రస్తుతం నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

"గ్లో-అప్ అంటే అందంగా మారడం నా గోల్ కాదు.. కమ్‌బ్యాక్ ఇవ్వడమే నా అసలు లక్ష్యం" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

కొత్త ప్రాజెక్ట్‌లకు సంకేతమా..?

మోనాల్ చేసిన ఈ పోస్ట్ చూసిన అభిమానులు, ఆమె త్వరలోనే కొత్త సినిమాలు లేదా వెబ్ సిరీస్‌లతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారేమోనని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు, క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

గ్లామర్, కాన్ఫిడెన్స్, కమ్‌బ్యాక్ స్పిరిట్ కలిస్తే అది మోనాల్ గజ్జర్ స్టైల్ అని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.



# లాభాల్లో ముగిసిన సూచీలు...

## పీఎస్‌యూ బ్యాంకులు, హెల్త్‌కేర్ షేర్ల జోరు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ చివరి గంటలో కొనుగోళ్లు ఊపందుకోవడంతో కీలక సూచీలు నష్టాల నుంచి కోలుకున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌యూ), హెల్త్‌కేర్, రియల్టీ షేర్లకు బలమైన కొనుగోళ్ల మద్దతు లభించింది. అయితే, ఐటీ రంగంలో చోటుచేసుకున్న అమ్మకాల ఒత్తిడి మార్కెట్ లాభాలను కొంతమేర పరిమితం చేసింది.

- 254 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్, 82 పాయింట్ల లాభంతో నిఫ్టీ
- ఐటీ రంగం షేర్లలో అమ్మకాల ఒత్తిడి, సూచీ 1.19 శాతం నష్టం
- లాభాల్లోనే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు
- డాలర్‌తో పోలిస్తే 16 పైసలు బలపడిన రూపాయి

ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 254.36 పాయింట్లు (0.33 శాతం) పెరిగి 77,409.98 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 82.30 పాయింట్లు (0.34 శాతం) లాభపడి 24,168.00 వద్ద ముగిసింది.

రంగాల వారీగా పరిశీలిస్తే, నిఫ్టీ హెల్త్‌కేర్ ఇండెక్స్ దాదాపు ఒక శాతం మేర పుంజుకోగా, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ రియల్టీ సూచీలు కూడా గణనీయమైన లాభాలను నమోదు చేశాయి. దీనికి విరుద్ధంగా, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 1.19 శాతం నష్టపోయి అత్యంత బలహీనంగా నిలిచింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ (ఇండిగో), ఎన్‌టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ వంటి కీలక షేర్లు సూచీల లాభాలకు బాసటగా నిలిచాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ సానుకూల ధోరణి కనిపించగా, నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం లాభాల్లో ముగిశాయి.

సాంకేతికంగా నిఫ్టీకి 24,200 స్థాయి వద్ద తక్షణ నిరోధం ఉందని, దానిని అధిగమిస్తే 24,400 వరకు వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దిగువన 24,000 స్థాయి కీలక మద్దతుగా పనిచేస్తుందని, ఒకవేళ ఆ స్థాయిని కోల్పోతే లాభాల స్వీకరణ చోటుచేసుకోవచ్చని భావిస్తున్నారు.

మరోవైపు, డాలర్‌తో రూపాయి మారకం విలువ వరుసగా ఐదో రోజు బలపడి 94.32 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి 16 పైసలు మెరుగుపడింది.

# బీసీసీఐ కీలక నిర్ణయం.. ఐపీఎల్ 2027 షెడ్యూల్‌లో మార్పు!

స్పోర్ట్స్ డెస్క్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అభిమానులకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక అప్‌డేట్ అందించింది. 2027లో జరగబోయే 20వ ఐపీఎల్ ఎడిషన్ షెడ్యూల్‌లో బీసీసీఐ భారీ మార్పులు చేయనుంది. సాధారణంగా మార్చి చివరి వారంలో ప్రారంభమై, మే ఆఖరి వరకు సాగే ఈ టోర్నీని వచ్చే ఏడాది రెండు వారాల ముందే ప్రారంభించనున్నారు.

ఐపీఎల్ 2027 సీజన్‌ను మార్చి 10 నుంచి మే 15 వరకు నిర్వహించేలా కొత్త విండోను ఖరారు చేసినట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా గురువారం వెల్లడించారు. మే నెల చివరి వారాల్లో దేశంలో నమోదవుతున్న విపరీతమైన ఎండల తీవ్రత, కొన్ని



ప్రాంతాల్లో ముందస్తు రుతుపవనాల ప్రభావం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ 2026 సీజన్ మే 31 వరకు కొనసాగడం వల్ల ఆటగాళ్లు, మైదానానికి వచ్చే అభిమానులు తీవ్రమైన ఉక్కపోత, ఎండలతో ఇబ్బంది పడ్డారని వెల్లడించారు.

ప్రేక్షకుల సౌకర్యార్థమే టోర్నీని రెండు వారాలు ముందుకు జరుపుతున్నామని తెలిపారు. ఇదే సమయంలో ఐపీఎల్‌లో మ్యాచ్‌ల సంఖ్య పెరగవచ్చనే ఊహాగానాలకు సైకియా తెరదించారు. అంతర్జాతీయ క్రికెట్ క్యాలెండర్, ఇతర దేశాల ద్వైపాక్షిక సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే ప్రతిపాదనను ప్రస్తుతానికి పక్కనబెట్టామన్నారు. వచ్చే సీజన్‌లో కూడా పాత పద్ధతిలోనే 74 మ్యాచ్‌లు జరుగుతాయని స్పష్టం చేశారు.

# వైభవ్, తిలక్ వర్మపై బీసీసీఐ వేటు..

## మ్యాచ్ ఫీజుల్లో భారీ కోత!

భారత్-ఏ జట్టు తరఫున ముక్కోణపు వన్డే సిరీస్‌లో ఆడుతున్న యువ క్రికెటర్లు వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మలపై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. మైదానంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఇద్దరి మ్యాచ్ ఫీజుల్లో కోత విధిస్తూ జరిమానాలు విధించింది. యువ ఆటగాళ్లు తమ ప్రవర్తనలో మరింత బాధ్యత చూపాల్సిన అవసరం ఉందని బీసీసీఐ స్పష్టం చేసింది.



శ్రీలంక-ఏతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ వివాదంలో చిక్కుకున్నాడు. మ్యాచ్ సందర్భంగా శ్రీలంక ఆటగాడు వీసెన్ హల్లంబాగే చేసిన వ్యాఖ్యలు, ఎగతాళికి స్పందించిన వైభవ్ సహనం కోల్పోయి అతని వైపు దూసుకెళ్లి చేతితో నెట్టిన ఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటన మైదానంలో ఉద్రిక్తతకు దారితీయడంతో పాటు సోషల్ మీడియాలో కూడా పెద్ద చర్చకు కారణమైంది. యువ ఆటగాడి ప్రవర్తనపై అభిమానులు, మాజీ క్రికెటర్లు విమర్శలు వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై మ్యాచ్ రిఫరీ ప్రదీప్ జయప్రకాష్ నివేదిక సమర్పించగా, దానిని పరిశీలించిన బీసీసీఐ వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత విధించింది. అదే ఘటనలో పాల్గొన్న శ్రీలంక ఆటగాడు హల్లంబాగేకు కూడా శ్రీలంక క్రికెట్ బోర్డు 50 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించింది. గొడవను ఆపేందుకు జోక్యం చేసుకున్న శ్రీలంక సీనియర్ ఆటగాడు నిరోషన్ డిక్వెల్లాపై కూడా 20 శాతం ఫీజు కోత విధించడం గమనార్హం.

మరోవైపు భారత్-ఏ జట్టు కెప్టెన్ తిలక్ వర్మ కూడా క్రమశిక్షణా ఉల్లంఘన ఆరోపణలు ఎదుర్కొన్నాడు. మ్యాచ్ సమయంలో సూపర్ ఓవర్ నిర్వహణ, నోబాల్ నిర్ణయాలు, వెలుతురు పరిస్థితులకు సంబంధించిన అంశాలపై తిలక్ పలుమార్లు అంపైర్లతో వాగ్వాదానికి దిగినట్లు రిపోర్టుల్లో పేర్కొన్నారు. మ్యాచ్ అధికారులతో అనుచితంగా ప్రవర్తించడం నిబంధనలకు విరుద్ధమని భావించిన మ్యాచ్ రిఫరీ, తిలక్‌పై చర్యలు తీసుకోవాలని సూచించాడు.

దీంతో బీసీసీఐ తిలక్ వర్మ మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది. కెప్టెన్‌గా మైదానంలో మరింత సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని బీసీసీఐ భావించినట్లు తెలుస్తోంది. యువ ఆటగాళ్లకు ఆదర్శంగా ఉండాల్సిన బాధ్యత కెప్టెన్లపై మరింత ఎక్కువగా ఉంటుందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

సాధారణంగా భారత్-ఏ, శ్రీలంక-ఏ వంటి జట్ల మధ్య జరిగే



మ్యాచ్‌లు నేరుగా ఐసీసీ పరిధిలో ఉండవు. అందువల్ల క్రమశిక్షణా ఉల్లంఘనలకు సంబంధించిన చర్యలను ఆయా దేశాల క్రికెట్ బోర్డులే తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో, భారత్-ఏ జట్టు ప్రస్తుతం కీలకమైన ట్రై సిరీస్ ఆడుతోందని, సీనియర్ జట్టులో స్థానం కోసం పోటీ పడుతున్న యువ ఆటగాళ్లు వివాదాలకు దూరంగా ఉండి తమ ఆటపై మాత్రమే దృష్టి సారించాలని సూచించింది. ప్రతిభతో పాటు క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని ఈ చర్యల ద్వారా బోర్డు స్పష్టమైన సందేశం ఇచ్చింది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341